అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 21 మే 2023

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుధ్య పనులు చేపట్టాలని తహసీల్దార్ పుష్ప తెలిపారు.పారిశుధ్య పనుల పరిశీలన కార్యక్రమంలో భాగంగా శనివారం మండలపరిధిలోని నెమ్మికల్ గ్రామాల్లో వీధులను పరిశీలించారు.శుభ్రం చేయడం వీధిలో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలన్నారు.వచ్చే వర్షాకాలంలో ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉష్ణోగ్రతలు

	గరిష్ట	కనిష్ట
నల్లగొండ	40.5	24.4
సూర్యాపేట	42.3	33.1
యాదాద్రిభువనగిరి	43.7	22.1

కల్వకుంట్లలో కదిలిన ఎర్రదండు



- కదం తొక్కిన కల్వకుంట్ల
- కోలాటాల ప్రదర్శన.. కళాకారుల ఆటపాటలు..
- అమరవీరుల కుటుంబాలకు సన్మానం

నవతెలంగాణ-మునుగోడు

కల్వకుంట్ల గ్రామం అనగానే కమ్యూనిస్టులకు కంచుకోటగా పేరుగాంచిన గ్రామం. ప్రస్తుత సమాజంలో గ్రామాలలో శరవేగంగా రాజకీయ మార్పులు జరుగుతున్నప్పటికీ మునుగోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో దశాబ్దాల కాలం నుండి ఎర్రజెండా సిద్ధాంతాలకు కట్టుబడి నాటితరం నాయకుల నుండి నేటితరం యువత కూడా ఎర్రజెండా కోసం అడుగులు వేస్తూ అహర్నిశలు కృషి చేస్తున్నారు. మండలంలోని కల్వకుంట గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన సీపీఐ(ఎం) కార్యాలయం, మాజీ సర్పంచ్ బొందు పెద్ద నరసింహ అమరవీరుల స్మారక భవన ప్రారంభోత్సవంకు శనివారం ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు సీపీఐ(ఎం) జిల్లా, మండల నాయకులతో పాటు గ్రామంలోని కార్యకర్తలు, యువకులు, చిన్నారులు ఘన



స్వాగతం పలికారు. మహిళలు కోలాట ప్రదర్శనతో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. యువత గ్రామ కార్యకర్తలు ఎర్ర దుస్తులను ధరించి ఎర్ర సైన్యంను తలపించేలా ఎర్రదండు సాగింది. సభ వేదిక వద్ద ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ ఆధ్వర్యంలో అమరవీరులను స్మరించుకుంటూ ఆటపాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో అమరులైన కుటుంబాలకు, పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన సీనియర్ నాయకులను, పార్టీ జిల్లా మండల నాయకులను ఘనంగా సన్మానించారు. మండలంలోని





కల్వకుంట్ల గ్రామానికి చెందిన ఎండీ. చందు భవన నిర్మాణ అవసరాలకు 20 వేల ఆర్థిక సహాయంను సభలో తమ్మినేని వీరభద్రానికి అందజేశారు.

ఎందుకు తెచ్చారు....ఎందుకు రద్దు చేశారు

- ప్రజాధనం వృథా చేస్తున్న మోడీ
- విలేకరుల సమావేశంలో జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పెద్ద నోట్లు ఎందుకు తెచ్చారు.. ఎందుకు రద్దు చేశారో మోడీ ప్రజలకు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గతంలో నల్లధనం వెలికి తీస్తానని చెప్పి అప్పట్లో ఉన్న 500, 1000 రూపాయల నోట్లు రద్దు చేశారని గుర్తు చేశారు. నల్లధనం మాత్రం రాలేదని, కొత్త నోట్లు ముద్రించేందుకు ఎనిమిది వందల కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. ఇప్పుడు 2000 నోటును రిజర్వ్ బ్యాంక్ ఉపసంహరించుకున్నట్లు ప్రకటించారని, దీనివల్ల ఆ నోట్లు ముద్రించేందుకు కోట్ల రూపాయలు వృథ అయ్యాయని విమర్శించారు. ఎందుకు తెచ్చారు... ఎందుకు రద్దు చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. నోట్ల రద్దు వెనక రాజకీయ కోణం ఉందని, వారి ప్రయోజనాల కోసమే నోట్లను రద్దు చేస్తున్నారని చెప్పారు. మోడీ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం సరైనది కాదన్నారు. 2000 నోట్లను తీసుకురావడంపై ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ఇప్పుడు నోటు రద్దు చేయడం వెనక ప్రజలకు ప్రయోజనం ఏమి ఉండదన్నారు. రాజకీయ ఎత్తుగడలో భాగంగానే మోడీ నోట్లను రద్దు చేస్తున్నాడని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి వచ్చే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వ తిరోగమనానికి నోట్లరద్దు పరాకాష్ట

- ఆర్థికంగా దేశాన్ని దెబ్బతీసే కుట్ర
- పెట్టుబడిదారుల రహస్య ఎజెండాలో భాగమే
- దేశంలో బీజేపీ పతనం ప్రారంభం
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



నోట్ల రద్దుతో కేంద్రంలో మోడీ పాలనకు తిరోగమనం మొదలైందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.ఇది దేశాభివృద్ధికి ఎంత మాత్రం దోహద పడదని ఆయన తేల్చి చెప్పారు.శనివారం సూర్యాపేట జిల్లాకేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నోట్ల రద్దుపై స్పందించారు.ఆర్థికంగా దేశాన్ని దెబ్బతీసే కుట్రలో మోడీ సర్కార్ పన్నిన పన్నాగమే నోట్లరద్దు చర్యగా ఆయన మండిపడ్డారు.పెట్టుబడిదారుల రహస్య ఎజెండాను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలుచేస్తుందనడానికి ఇదొక చక్కటి ఉదాహరణ అని ఆయన తెలిపారు.అసలు రూ.2,000 నోట్లను ఎందుకు తెచ్చారో... ఎందుకు రద్దు చేశారో అన్నది దేశ ప్రజలకు వివరణ ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.ఉపయోగం లేదనుకున్నప్పుడు ఎందుకు తీసుకొచ్చారన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు.ఏం ఆశించి ఈ చర్యకు ఉపక్రమించారనే సర్వత్రా వెలువడుతున్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత మోడీ సర్కార్‌పై ఉందన్నారు.నోట్లరద్దు వెనుక ఉన్న బీజేపీ రహస్యఎజెండాను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.నోట్లరద్దుతో ప్రయోజనం ఉందని భావిస్తే బహిరంగపర్చడానికి ఉన్న ఇబ్బంది ఏమిటో తేల్చి చెప్పాలన్నారు.ఆర్‌బీఐను ముందు పెట్టి ప్రజల కండ్లు గప్పే ప్రయత్నం తప్ప మరోటి కాదని ఆయన మోడీ సర్కార్‌పై మండిపడ్డారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం పతనావస్థకు చేరుకుందని మంత్రి విమర్శించారు.

లోక్‌సభ ఎన్నికల నాటికి దేశంలో బలీయమైన శక్తిగా బీఆర్ఎస్

లోకసభ ఎన్నికల నాటికి దేశంలో బీఆర్ఎస్ బలీయమైన శక్తిగా ఆవిర్భవిస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు.విజన్ ఉన్న నాయకుడిగా దేశ ప్రజల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎనలేని ఆదరణ ఉందని పేర్కొన్నారు.శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.మహారాష్ట్రలో బీఆర్ఎస్ నమోదు చేసుకున్న విజయంపై ఆయన స్పందించారు.బీఆర్ఎస్ మహారాష్ట్రలో సృష్టించిన ప్రభంజనం సెగలు హస్తినను తాకుతున్నాయన్నారు.ఎత్తుగడలో భాగమే కర్నాటక ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉన్నదని వెల్లడించారు.బీఆర్ఎస్ పోటీలో లేకపోవడమే అక్కడ కాంగ్రెస్ గెలుపునకు దోహదపడిందన్న అంశాన్ని విస్మరించొద్దన్నారు.

పేదల కడుపు మాడుతోంది

- టైంకు బియ్యం సప్లయ్ కాక నిరుపేదలు అవస్థలు

నవతెలంగాణ-నల్లగొండ

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఉచిత బియ్యానికి కోత పెట్టిన రాష్ట్ర సర్కారు రూపాయికి కిలో బియ్యం కూడా సక్కగ ఇస్తలేదు. రేషన్ షాపులకు సకాలంలో బియ్యం సరఫరా చేయకపోవడంతో పేదల కడుపు మాడుతోంది. దీనికితోడు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు లారీలను మళ్ళించడం, ఒక కారణమైతే సర్వర్ డౌన్, సిగ్నల్ ప్రాబ్లమ్స్, వేయింగ్, బయోమెట్రిక్ మెషీన్లు పనిచేయకపోవడం మరో కారణం. జిల్లాలో వేలాది పేద కుటుంబాలు బియ్యం అందక తిప్పలు పడుతున్నాయి. రేషన్ షాపుల ద్వారా ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు బియ్యం పంపిణీ చేయాల్సి ఉంది కానీ గడువును18వ తేదీ వరకు పొడిగించినా ఇప్పటివరకు రేషన్ దుకాణాలకు బియ్యం అందని పరిస్థితి నెలకొంది. కనగల్ మండలంలోని రేగట్టే, నల్లగొండ మండలంలోని గుండ్లపల్లి రేషన్ షాపులకు అసలు బియ్యం సరఫరా కాలేదు.

ఒకటో తేదీలోపు బియ్యం అందట్లే..

రేషన్ షాపులకు రావాల్సిన కోటాను ఆలస్యంగా ఇస్తుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని డీలర్లు చెబుతున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు బియ్యం పంపిణీ పూర్తి కాగానే..20 తేదీలోపు డీడీలు కట్టించుకొని, 30 తేదీలోగా ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు బియ్యం సరఫరా చేయాలి. కానీ అధికారుల నిర్లక్ష్యం, స్టేజ్-2 కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం వల్ల ఆలస్యమవుతోంది. స్టేజ్-2 కాంట్రాక్టర్లు నాలుగు లారీలు పెట్టాల్సిన చోట సమయానికి పెట్టకపోవడంతో సింగిల్, డబుల్ కోటాల విషయంలోనూ అధికారులకు క్లారిటీ లేకపోవడంతో ఆలస్యంగా డీడీలు కట్టించుకొని లేట్‌గా రిలీజ్ ఆర్డర్ ఇస్తున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రెండు, మూడు విడతలుగా బియ్యం పంపుతున్నారు. ఉదాహరణకు 150 క్వింటాళ్ల కోటా ఉన్న షాపుకు తాపకు 50 నుంచి 100 క్వింటాళ్లు ఇస్తున్నారు. మార్చి నెల వరకు కేంద్రం ఇచ్చే ఫ్రీ రేషన్‌తో కలుపుకొని డబుల్ కోటా ఉండడంతో మూమెంట్ ఆలస్యమైందని చెప్పారు. కానీ, మూడు నెలల నుంచి సింగిల్ కోటానే ఇస్తున్నా పరిస్థితి మారలేదు.

సర్వర్, సిగ్నల్ సమస్యలతో పరేషాన్..

రేషన్ షాపుల్లో ఆన్‌లైన్ విధానంలో బియ్యం పంపిణీ చేస్తున్నారు. దీంతో మారుమూల ప్రాంతాల్లోనే కాకుండా పట్టణాల్లోనూ సిగ్నల్ సమస్యలు తలెత్తుతున్నాయి. జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో సిగ్నల్స్ కోసం ఇండ్లు, చెట్లపైకి ఎక్కి పడిగాపులు కాయాల్సి వస్తోంది. మాటిమాటికి సర్వర్ డౌన్ కావడం, లేదా ఓపెన్ కాకపోవడం వంటి సమస్యలు వేధిస్తున్నాయి. దీనికి తోడు జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు లారీలు వెళ్లడంతో నిరుపేదలకు అందాల్సిన రేషన్ బియ్యంకు బ్రేక్ పడింది. దీంతో రేషన్ షాపులకు అందాల్సిన ఉచిత బియ్యం సమయానికి రాకపోవడంతో నిరుపేదలు రేషన్ దుకాణాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. అదేవిధంగా ఈ-పాస్, వేయింగ్ మెషీన్లు పనిచేయక డీలర్లు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం మార్చి నెల నుంచి ఓటీపీ సిస్టమ్ తొలగించి మళ్లీ బయోమెట్రిక్ సిస్టమ్‌నే అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో వృద్ధులతో పాటు కొంతమందికి వేలిముద్రలు పడడం లేదు. దీనివల్ల రోజుకు 50 మందికి కూడా బియ్యం పోయలేకపోతున్నామని డీలర్లు చెబుతున్నారు.

తరుగు భారం డీలర్లపైనే..

రేషన్ షాపులకు 50 కిలోల బియ్యం బస్తాలను సప్లై చేస్తున్నారు. ఇవి రైస్ మిల్లుల నుంచి స్టేజ్-1 గోడౌన్లకు, అక్కడినుంచి ఎంఎల్ఎస్ పాయింట్లకు, వాటి నుంచి రేషన్ షాపులకు చేరుతాయి. ఈ క్రమంలో సంచులు చిరిగిపోయి, రంధ్రాలు పడి బియ్యం పోతుంటాయి. దీంతో ఈ మూడు దశల్లో సంచులను కాంటా వేయాలి. కానీ ఎంఎల్ఎస్ పాయింట్లలో తూకం వేయకుండానే రేషన్ షాపులకు సప్లై



చేస్తున్నారు. 50 కిలోల సంచుల్లో 47 నుంచి 49 కిలోల బియ్యం మాత్రమే వస్తున్నాయని డీలర్లు చెబుతున్నారు. వంద క్వింటాళ్లలో రెండు మూడు క్వింటాళ్ల తరుగు కిందే పోతున్నాయని, ఈ భారాన్ని తమపైనే మోపుతున్నారని వారు వాపోతున్నారు. ఆఫీసర్లను అడిగితే కాంటా వేశామని అంటున్నారని, దీనికి సంబంధించిన రిసిప్టులు ఇవ్వడం లేదంటున్నారు.

ఇంతవరకు రేషన్ షాప్‌కు బియ్యం రాలే...

దోమల పల్లి సైదమ్మ (నల్లగొండ మండలం అనంతారం)



ప్రతినెల ఐదవ తారీకులోపు రేషన్ షాపుకు బియ్యం వచ్చేవి. ఈనెల 20 తారీకు వరకు కూడా రేషన్ షాప్‌కి ఇంతవరకు బియ్యం రాలేదు. సమయానికి బియ్యం రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇప్పటికైనా సమయానికి రేషన్ షాపుకు బియ్యం సరఫరా చేయాలి.

లారీల కొరత వల్లనే ఆలస్యంగా రేషన్ సరఫరా

వైద్యుల సత్యనారాయణ (రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి)



ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో లారీల కొరత తీవ్రంగా ఉండడంతో రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా ఆలస్యంగా జరుగుతుంది. ప్రభుత్వం వెంటనే అదనపు లారీలతో రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేయాలి.

ఎండ తీవ్రతకు అల్లాడుతున్న ఉపాధి కూలీలు

- వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-ఆలేరురూరల్



ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కాసేపు సేద తీరేందుకు నీడ లేక, తాగేందుకు నీళ్ల లేక పెరుగుతున్న ఎండ తీవ్రతతో కూలీలు అల్లాడుతున్నారని , నెలల తరబడి చేసిన పనికి డబ్బులు రాక కూలీలు తమ కుటుంబాలను పోషించుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఆ సంఘం ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పటేల్‌గూడెంలో ఉపాధికూలీలు పని చేస్తున్న ప్రదేశాన్ని సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ ఉపాధిహామీ చట్టంలో గతేడాది 10 వారాలు కూలీలు పనిచేస్తే వారికి చేసిన పనికి పే స్లిప్పులు ఇవ్వక,డబ్బులు చెల్లించకపోవడంతో కూలీలంతా ఆ డబ్బులు ఎప్పుడు చెల్లిస్తారోనని ఎదురుచూస్తున్నారన్నారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు రోజువారీగా కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు, చేసిన పనికి వారం వారం ఇవ్వాల్సిన పే స్లిప్పులు, 15 రోజులకు ఒకసారి చెల్లించాల్సిన డబ్బుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదన్నారు.ఇప్పటికైనా ఉపాధి హామీలో పనిచేస్తున్న సిబ్బంది,కార్మికుల సమస్యలను నిరంతరం తెలుసుకొని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.సంబంధిత అధికారులు ఒకే మండలంలో మూడు నాలుగు ఏండ్లుగా తిష్ట వేసి కూలీల సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో లేరన్నారు.వారందర్ని మార్చాలని జిల్లా అధికారులను కోరారు.మోడీ ప్రభుత్వ విధానాల వల్ల బ్యాంక్ అకౌంట్,ఆధార్ లింకు కోసం కూలీలు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.పేరుకే రోజుకు కూలీ 272 రూపాయలు ఇస్తామని చెప్పి కొలతల పేరుతో 150 రూపాయలు దాట్టడం లేదని 150 రూపాయలతో కుటుంబాన్ని ఏ విధంగా పోషించుకుంటారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొలతలతో సంబంధం లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన రూ.272 ఇవ్వాలని డిమాండ్ చేశారు.చట్టపరంగా పని ప్రదేశంలో నీడకోసం టెంట్లు, తాగడానికి మంచి నీళ్లు, పని ప్రదేశంలో మెడికల్ కిట్ ఉండాలని, అయినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కేంద్రం ఇటీవల తీసుకొచ్చిన నూతన నిబంధనల ప్రకారం ఉదయం, సాయంత్రం రెండు సార్లు కూలీల ఫొటోలు తీసుకొని యాప్‌లో అప్‌లోడ్ చేయాలని, ఆధార్ బ్యాంకు లింక్ అని కొత్త కొత్త జీవోలు తెచ్చి కూలీలను భయభ్రాంతులకు గురి చేస్తున్న మోడీ ప్రభుత్వం వేతనాలు మాత్రం ఎందుకు సక్రమంగా చెల్లించడం లేదని ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వం గడ్డపారలు,పారలు,ఇనుప తట్టలు, గొడ్డళ్లు, కొడవళ్లను అందించాలని, తాగునీటి కోసం గతంలో కూలీలకు రూ.5 చెల్లించేవారని వాటిని చెల్లించాలని కోరారు. ఏప్రిల్,మే నెలల్లో ఎండల్లో పనిచేసే కూలీలకు 20శాతం అదనపుభత్యం కూడా చెల్లించాలని, కొలతలతో సంబంధం లేకుండా చట్టప్రకారం రూ.272 చెల్లిస్తూనే, రోజు కూలి రూ.600 పెంచాలని కోరారు.ఉపాధి పని దినాలు 200 రోజులకు పెంచాలని, ప్రమాదబీమా సౌకర్యం కల్పించి, ప్రమాదంలో చనిపోయిన కూలీలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.వీటి సాధన కోసం, చట్ట పరిరక్షణ కోసం ఈ నెల 25న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర సదస్సు వ్యవసాయ కూలీలు, ఉపాధి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు గ్యార అశోక్, మండల ఉపాధ్యక్షులు బొమ్మ శ్రీను, ఉపాధికార్మికులు బొమ్మకంటి జ్యోతి, నిలికొండ నిర్మల, మంజుల, లక్ష్మీ, దశరథ, ఊర్మిళ, భారతమ్మ బీమగాని లత, ఏనుగు వెంకటరెడ్డి, పిక్క కొమరయ్య, మామిడాల చంద్రయ్య, బంద్రు పద్మ, చంద్రమ్మ బాలనర్సయ్య వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి



- అర్హులైన వారిని సీసీలుగా ప్రమోషన్ కల్పించాలి
- అఖిల భారత వ్యవసాయం కార్మిక సంఘం పధాన కార్యదర్శి బీ.వెంకట్

నవతెలంగాణ-నల్లగొండ

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఐకేపీ వీవోఏల సమస్యలను తక్షణమే పరిష్కరించి, వారు చేస్తున్న సమ్మెను విరమింపజేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బీ.వెంకట్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో బొజ్జ చిన్న వెంకులు అధ్యక్షతన నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 17,608 మంది ఐకేపీ వీవోఏలు గత 20 ఏండ్లుగా పనిచేస్తున్నారని, వీరికి ఉద్యోగ భద్రత, గుర్తింపు కార్డులు, ప్రమోషన్లతో పాటు, సాధారణ ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించలేదన్నారు. వీటి సాధనకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపీ వీఓఏలు చాలా కాలంగా పలు నిరసన కార్యక్రమాలు చేసినా, ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడంతో గత 34 రోజులుగా మండల కేంద్రాల్లో నిరవధిక సమ్మెకు పూనుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో మహిళల అభ్యున్నతి కోసం డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేస్తూ, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి అవగాహన కల్పిస్తున్నారని, సభ్యులకు లోన్లు ఇప్పించి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. డ్వాక్రా సంఘాల లావాదేవీలన్నీ రికార్డు చేస్తూ ఎస్‌హెచ్‌జి లైవ్ మీటింగ్ పెట్టి ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తు సంఘాల పనులే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అమలయ్యేలా కృషి చేస్తున్నారని అయినా వీరికి పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) నుండి కేవలం రూ.3,900లు మాత్రమే గౌరవవేతనం ఇస్తూ చేతులు దులుపుకుంటుదని విమర్శించారు. గ్రామసంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెలా వీఏవోల వ్యక్తిగత ఖాతాల్లోకి కనీస వేతనం రు.26వేలు చెల్లించాలని, వీరిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, గుర్తింపు కార్డులివ్వాలివ్వడంతో పాటు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రూ.10లక్షల సాధారణ ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, జాబ్ చార్టర్‌తో సంబంధం లేని ఆన్‌లైన్ పనులను వీరితో చేయించొద్దని, వీరిపైన మహిళా సంఘాల ఒత్తిడి లేకుండా ఎస్‌హెచ్‌జీలకు వీఎల్ఆర్, అర్హులైన వీవోఏలను సీసీలుగా ప్రమోషన్ కల్పించాలని కోరారు. వెంటనే వీఓఏల న్యాయమైన డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య, మహిళా కూలీలా జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ, ఆఫీస్ బేరర్స్ కత్తుల లింగస్వామి, పిల్లుట్ల సైదులు, జటావత్ రవినాయక్, చింతపల్లి లూర్దు మారయ్య మన్యం బిక్షం, గండమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



క్రీడామైదానంలో మౌలిక వసతులు కల్పించాలి

- ఆదనపు కలెక్టర్‌పాటిల్ హేమంత కేశవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

క్రీడా మైదానాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ పాటిల్ హేమంతకేశవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లాలో సీఎం కప్ నిర్వహణలో భాగంగా జిల్లా స్థాయిలో జరిగే క్రీడల సందర్భంగా క్రీడామైదానాలను పరిశీలించి మాట్లాడారు.క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని అలాగే క్రీడలు మానసికోల్లాసానికి దోహద పడతాయన్నారు.ఈ నెల 15 నుండి 17 వరకు మండల స్థాయిలో క్రీడాపోటీలు విజయవంతంగా నిర్వహించామని తెలుపుతూ ఈ నెల 22వ తేదీ లోపు క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.స్థానికంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాలీబాల్, కోకో, కబడ్డీ, బాస్కెట్‌బాల్ ఇతర క్రీడలు, ఎస్‌వీ డిగ్రీ కళాశాలలో అథ్లెటిక్స్ అలాగే పబ్లిక్ క్లబ్‌లో బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ నెల 22 నుండి 24 వరకు నిర్వహించే క్రీడల సందర్భంగా క్రీడామైదానాలను పరిశీలించి వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాలలో క్రీడాకారులు ఇబ్బందిపడకుండా పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సురేష్, జిల్లా యువజన క్రీడల అధికారి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ లబ్దిదారులకు కుట్టుమిషన్లు అందజేత

- ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్/రూరల్



2018-19గాను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆలేరు మండలంలోని ఇద్దరు లబ్దిదారులకు రూ.50,000 విలువచేసే రెండు ఎంబ్రాయిడరీ కుట్టు మిషన్లను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అందజేశారు. శనివారం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎంపికైన పంగ సరిత (మందనపల్లి), చెవుల స్వరూప (కొలనుపాక)లకు ఎంబ్రాయిడరీ కుట్టుమిషన్లను శనివారం అందజేశారు.ఈ సందర్భంగా గుండాల, రాజపేట మండలాలకు చెందిన లబ్దిదారులకు రుణాలను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్‌రావు, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్, ఆయా మండలాలకు సంబంధించిన సర్పంచులు పాల్గొన్నారు.

ఎస్టీ లబ్దిదారులకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

సీఎం గిరి వికాసం పథకంలో భాగంగా ఎస్టీ లబ్దిదారులకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.జిల్లా కలెక్టరేట్ మినీ కార్యాలయంలో శనివారం గ్రామీణ అభివృద్ధి శాఖ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సీఎం గిరి వికాసం పథకంలో భాగంగా అర్హులైన ఎస్టీ లబ్దిదారులను గుర్తించి ఇద్దరు లబ్దిదారులకు కలిపి ఐదెకరాల భూమి ఉన్న రైతుల భూములలో జియాలజిస్ట్‌చే నీటి లభ్యతను సర్వే చేసిన తదుపరి బోరు బావులను తొవ్వించడం జరుగుతుందని తెలిపారు.ఈ బోరుబావులకు విద్యుత్ కనెక్షన్లు త్వరితగతిన పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.డీఆర్‌డీఓ నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ కనెక్షన్ పూర్తి చేసినట్టయితే వారికి మోటారు పంపుసెట్లు సరఫరా చేసి వారి భూములు సాగులోకి తీసుకురావొచ్చని తెలిపారు.ఈ సమావేశంలో ఏపీడీ శ్యామల, పీఓ ఇనాయత్ అలీ, టీపీ హిదాయతుల్లా, విద్యుత్ శాఖ ఏడీఏ శ్యామ్‌కుమార్, నారాయణపూర్, భువనగిరి ఏఈలు, సర్కిల్ ఏఈలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాతా ప్రదర్శన

నవతెలంగాణ-తుంగతుర్తి

జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు తుంగతుర్తి మండలపరిధిలోని బాపన్‌బాయితండాలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమపథకాలు, హరితహారం, సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత,పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, వివిధ శాఖలపై తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కళాబృందంచే ఆటాపాట మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్,పల్లెలరాములు,పాకఉపేందర్, పల్లెలలక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

ఆదివారం 21 మే 2023

విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న పిల్లి రామరాజుయాదవ్

నవతెలంగాణ-నల్లగొండరూరల్



కనగల్ మండలం చర్ల గౌరారం గ్రామంలో ఆర్‌కేఎస్ ఫౌండేషన్ నిధులతో శనివారం నిర్మించిన గంగాదేవమ్మ దేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజుయాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చింతల యాదగిరిగౌడ్, మాజి ఎంపీటీసీ బోయపల్లి జానయ్యగౌడ్, మాజీ సర్పంచ్ చిలకరాజు వెంకటేశ్వర్లు, చింతల బ్రాహ్మయ్య, ఉపేందర్, మురళి, రామలింగయ్య, శంకర్, శ్రీకాంత్, నాగరాజు, కాషాయ్య, మల్లయ్య, శ్రీనయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాల్వల్లో పూడికతీత పనులు ప్రారంభం

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని సుందర్ నగర్ ప్రాంతంలో ఉన్న ప్రధాన మురికి కాల్వలో పూడికతీత పనులను మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో నాలాలు పొంగి పొర్లకుండ ముందు జాగ్రత్తగా పూడికలు తీస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ మగ్దూంపాషా, బీఆర్ఎస్ నాయకులు దుర్గారావు, కోల వెంకన్న, కందగట్ల ఆశోక్, సుధాకర్, యల్లయ్య రాంబాబు,నాగేందర్ పాల్గొన్నారు.

పునరావాసానికి చొరవ తీసుకోవాలి

- ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



దేవరకొండ నియోజక వర్గ పరిధిలో ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల రిజర్వాయర్‌ల నిర్మాణం కారణంగా నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసం కల్పించడానికి అధికారులు చొరవ తీసుకోవాలని దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో దేవరకొండ నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల ప్రాజెక్టుల నిర్మాణంతో ముంపుకు గురి అవుతున్న గ్రామాలకు చెందిన రైతులకు భూసేకరణ, నష్ట పరిహారం చెల్లింపు, పున రావాసం, పోడు భూములు, దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముంపు గ్రామాలలో ఎక్కడెక్కడ గ్రామసభలు జరిగాయి. ఇంకా ఎక్కడెక్కడ జరగాల్సి ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. నక్కల గండి తండా లేబౌట్ త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పోడు భూముల విషయంలో సర్వే పూర్తి అయిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిండి రిజర్వాయర్ నుండి వాగులోకి వృథాగా పోతున్న నీటిని చందంపేట, నేరేడుగొమ్ము మండలాలకు చెందిన చెరువులకు తరలించడానికి చర్యలు తీసుకోవాలని ఇంజనీర్లను కోరారు. దేవరకొండ మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా పార్కు పనులు వేగంగా జరగాలని సంబంధిత ఏజెన్సీ వారిని కోరారు. వైకుంఠధామం పనులు వెంటనే ప్రారంభించాలని తెలిపారు. అంతేగాక వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ధోబిగాట్ మొదలగు పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డులలో రోడ్ల మరమ్మత్తులు చేయాలని అధికారులను కోరారు. జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. దేవరకొండ నియోజకవర్గంలోని పెండ్లిపాకల రిజర్వాయర్, నక్కలగండి తండా రిజర్వాయర్ పరిధిలోని గుడితండా, సర్కిల్ తండా, చింతపల్లి, పెద్దగట్టు, ఎల్లమల మంద, దేవర చర్ల, మొదలగు గ్రామాలకు చెందిన వారికి సత్వరం న్యాయం చేయడానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూసేకరణ విషయంలో ఆర్డీవో ప్రత్యేక శ్రద్ధ చూపి అధికారులను సమన్వయం చేయాలని చెప్పారు. చింతపల్లి వారికి నష్టపరిహారం చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని స్పెషల్ కలెక్టర్‌లకు సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లు బడ్జెట్ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడానికి సిద్ధం చేయాలన్నారు. పోడు భూములను అటవీశాఖ అధికారులు, సర్వేయర్లు, తాసిల్దార్లు పరిశీలించి రిపోర్టును సమర్పించాలని ఆయన ఆదేశించారు. దేవరకొండ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల అనుమతి కొరకు ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) భాస్కరరావు, భూ సేకరణ ప్రత్యేక కలెక్టర్ రోహిత్ సింగ్, ఆర్డీఓ గోపి రామ్‌నాయక్, అటవీ, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, అర్అండ్‌బీ ఇంజనీర్లు, రెవెన్యూ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమ్మె పట్ల మొండివైఖరి వీడాలి

- సమ్మెను మరింత ఉధృతం చేస్తాం
- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తల హెచ్చరిక

నవతెలంగాణ-నల్లగొండ



ఐకేపీ వీఓఏల ఉద్యోగులు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 34 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మె పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని లేకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని అఖిలభారత న్యాయవాదుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల శంకరయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే.పర్వతాలు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, ఐఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ. జనాలుద్దీన్, ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్యాంసుందర్, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశం, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రెంట్ నాయకులు నజీరుద్దీన్, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ హెచ్చరించారు. గత 34 రోజులుగా తమ హక్కుల కోసం మండుటెండల సైతం లెక్కచేయకుండా విరోచితంగా పోరాడుతున్న ఐకెపి వివోఏ ఉద్యోగులకు సంఘీభావంగా శనివారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో18 వేల మంది వీవోఏలు డ్వాక్రా సంఘాల్లో పనిచేస్తున్న 40 లక్షల మంది మహిళలకు అనేక రకాల సేవలు అందిస్తున్నారు. కాని వారికి కనీస వేతనాలు ఇవ్వకుండా రూ.3,900 వేతనంతో రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు పెంచాలని అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించిన శాంతియుతంగా ఆందోళన చేసిన పట్టించుకోని నేపథ్యంలోనే నిరవధిక సమ్మెలోకి వెళ్ళామని ఇప్పటికీ 34 రోజులు కావస్తున్న ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డ చందంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. వివో ఎలు అడుగుతున్నవి గొంతెమ్మ కోరికలు కావని చాలా న్యాయమైనవి అని వాటిని కూడా పరిష్కారం చేయకుండా సమ్మెను విచ్చిన్నం చేయాలని నిర్బంధాన్ని కొనసాగిస్తే ప్రభుత్వానికి ప్రతిఘటన తప్పదని వారు హెచ్చరించారు. సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పోరాట కార్యాచరణను రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రభుత్వం ఇప్పటికైనా యూనియన్‌లతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 22న కలెక్టరేట్లు ముట్టడిస్తామని, 29న సెర్ప్ ఆఫీసు ముట్టడి, ఆ తర్వాత మరింత సమరశీల పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్‌టీయూ నియోజకవర్గ అధ్యక్షులు బొటర్ రవీందర్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అద్దంకి నరసింహ, పట్టణ అధ్యక్షులు సలివోజు సైదాచారి, హమాలి ఫెడరేషన్ జిల్లా నాయకులు నగర కంటి సుందరయ్య, ఆవురేసు మారయ్య, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతేపాక వినోద్ కుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పెరిక కృష్ణ, పందుల లింగయ్య, వివిధ సంఘాల నాయకులు వివో ఏలు ఏదుల లక్ష్మి, గుడిసె సువర్ణ, వై కోటిరెడ్డి,అవుతా సైదయ్య, తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమ్మెను వెంటనే పరిష్కరించాలి

- బతుకమ్మలతో ఆట-పాట టెంట్ వద్ద రాత్రి నిద్ర

నవతెలంగాణ-నల్లగొండ



ఐకేపీ వీఓఏల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గత 34 రోజులుగా సమ్మె చేస్తున్న వారి సమస్యలు పరిష్కరించి, సమ్మెను విరమింప చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి తిప్పర్తి మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో వీఓఎలు బతుకమ్మలతో ఆటపాట టెంట్ల వద్ద నైట్ నిద్ర కార్యక్రమంతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 18 వేల మంది ఐకేపీ వీఓఏల లక్షలాది మంది మహిళలని సామాజిక ఆర్థిక రంగాల్లో ముందుకు తీసుకుపోవడంలో కీలకమైన పాత్ర పోషిస్తున్నారన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో కుటుంబ పోషణ భారమై అర్ధాకలితో బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కనీస వేతన చట్టం 1948 ప్రకారం 26 వేల కనీస వేతనం ఇవ్వాలని సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం జోక్యం చేసుకొని సమ్మెను పరిష్కరించాలని కోరారు. వీఓఏల డిమాండ్‌లు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని, ప్రభుత్వం ఇంకా నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరి వెంకటరమణారెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్లు భీమగాని గణేష్, నరసింహ, ఐకేపీ వీఓఏల ఉద్యోగుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎల్క కోటిరెడ్డి లెంకల వసంత, నాయకులు మంత్రాల మంగమ్మ, రుమాన మల్లయ్య స్రవంతి, అశ్విని, సునీత ,నాగమ్మ, సువర్ణ, అన్నపూర్ణ, సామ్రాజ్యం, రమణ, లక్ష్మి, వసుమతి, పుష్ప, విజయ, పార్వతి, సంధ్య, జయమ్మ, అనిత, జయమ్మ, నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కంచర్ల పద్మకు నివాళులు

నవతెలంగాణ- చిట్యాలటౌన్



చిట్యాల పట్టణానికి చెందిన కంచర్ల శంకర్‌రెడ్డి సతీమణి కంచర్ల పద్మ మరణించారు. శనివారం ఆమె మృతదేహానికి శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చిట్యాలలోని వారి నివాసంలో పూల మాల వేసి నివాళులర్పించారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పొన్నం లక్ష్మయ్య ,మాజీ ఎంపీటీసీ గుండెబోయిన సైదులు యాదవ్, ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్ తదితరులు ఉన్నారు.



రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు

నవతెలంగాణ-కేతపల్లి

గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణకై ఈనెల 25న హైదరాబాదులో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు పిలుపునిచ్చారు. కేతేపల్లి మండల కేంద్రంలో శనివారం ఉపాధి పనులను పరిశీలించి ఈనెల 25న జరిగే సదస్సుకు సంబంధించిన కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులను ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందన్నారు. అదే విధంగా పట్టణాలకు ఆనుకుని ఉన్న గ్రామాలను కార్పొరేషన్ల పేరుతో పట్టణాల్లో విలీనం చేసిన తర్వాత ఆ గ్రామాలకు ఉపాధి పనులు పెట్టకుండా నిలిపి వేసిందని ఆరోపించారు. దీంతో వ్యవసాయ కార్మికులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో ఉన్నటువంటి పేదలకు ఉపాధి హామీ పనులను కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించి పనులు పెంచి రోజుకు 600 కూలి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం పని ప్రదేశంలో కూలీల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా కోండ్రు ఎల్లయ్య, తూముల మణెమ్మను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, దుర్గయ్య రజిత, వసంత, కనకమ్మ, సరిత పాల్గొన్నారు.

పేదలకు 'డబుల్' ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



రాజావరం గ్రామం జంగాలకాలనీ వాసులకు వెంటనే డబల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోర్ర శంకర్‌నాయక్ అన్నారు. శనివారం రాజావరం గ్రామం జంగాల కాలనీలో పేదల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అవుతున్న నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఏ ఒక్క పేదవానికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని ఆరోపించారు. జంగాల కాలనీ వాసులకు త్రాగడానికి నీరు లేక కరెంటు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి డబుల్ బెడరూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య గోపాల్, వెంకన్న, దుర్గమ్మ, సైదులు, సైదమ్మ, రాజు, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య ఆశయాలు ఆదర్శం

నవతెలంగాణ-చిట్యాల



బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం ప్రభుత్వాలను ప్రశ్నించిన మహానేత సుందరయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలం నేరడ గ్రామంలో శుక్రవారం రాత్రి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంటరానితనాన్ని రూపుమాపటం కోసం సహపంక్తి బోజనాలు పెట్టించి, దేవాలయాల్లోకి తీసుకెళ్ళిన సుందరయ్య జీవితం ఎంతో ఆదర్శ ప్రాయమని ఆయన సేవలను కొనియాడారు. ముందుగా సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం గ్రామంలో మేడే ప్రదర్శన చేసి ఎర్రజండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు కల్లూరి కుమారస్వామి, గ్రామశాఖ కార్యదర్శి కందగట్ల గణేష్, మాజీ సర్పంచ్ వడ్డెపల్లి ఎల్లయ్య, నాయకులు కల్లూరి లక్ష్మయ్య, మందుగుల యాదయ్య, కర్నాటి భిక్షం, పోలోజి ఈశ్వరాచారి, గంజి లక్ష్మయ్య, నర్సింహ్మాచారి, క్షతయ్య,రూపని బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిలీవిత్తనాలు అమ్మితే కఠినచర్యలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఎరువుల షాపుల యజమానులు నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే పిడి యాక్ట్ ప్రయోగించడానికి వెనకాడబోమని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హెచ్చరించారు. శనివారం సాయంత్రం చిట్యాల పాలసీతలీకరణ కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిరేకల్ నియోజకవర్గంలో నకిలీ విత్తనాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే చట్టపరంగా కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు ఆవుల ఐలయ్య యాదవ్, పొన్నం లక్ష్మయ్య ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, కోనేటి ఎల్లయ్య, కర్నాటి ఉప్పల వెంకటరెడ్డి, అమ్మరోజు బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

కుల వృత్తులను ఆదరిస్తున్న ప్రభుత్వం మాది

- యాదవులను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను రేవంత్‌రెడ్డి వెనక్కి తీసుకోవాలి
- ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

నవతెలంగాణ-నల్లగొండ



కుల వృత్తులను ఆదరిస్తున్న ప్రభుత్వం మాదని ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. యాదవ, కుర్మలను, యాదవుల కులవృత్తిని కించపరుస్తూ, యాదవ సామాజిక మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వెంటనే యావత్ యాదవ సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ జిల్లాకేంద్రంలో యాదవ, కుర్మల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీ, ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల నుండి క్లాక్ టవర్ సెంటర్ వరకు ర్యాలీ అనంతరం, క్లాక్ టవర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. అనంతరం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను సదర్ దున్నరాజులతో తొక్కించి, నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కులవృత్తులను ఏనాడూ పట్టించుకోలేదని, కులవృత్తులకు ఊతమిచ్చిన ఏకైక ప్రభుత్వం తమదే అన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, యాదవులను, యాదవుల కులవృత్తిని అవమానించేలా వ్యాఖ్యలుచేయడం యావత్ యాదవ, కుర్మ జాతి ఖండిస్తున్నదని, యాదవులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఈనెల 24వ తేదీ లోపు రేవంత్‌రెడ్డి యాదవులకు క్షమాపణ చెప్పకుంటే, 25వతేదీన పెద్దయెత్తున గాంధీభవన్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన ర్యాలీలో ప్రతి సంవత్సరం సదర్ పండుగ సందర్భంగా ప్రత్యేకంగా తెప్పించే దున్నపోతులను కూడా హైదరాబాద్ నుండి తెప్పించి వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు, యాదవ, కుర్మల జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ లొడంగి గోవర్ధన్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు సోమనబోయిన సుధాకర్ యాదవ్, నూక కిరణ్ యాదవ్, సాదం సంపత్ కుమార్ యాదవ్, చీర పంకజ్ యాదవ్, గుండెబోయిన అయోధ్య యాదవ్, ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, ఓయూ జెఏసి చైర్మన్ మన అశోక్ యాదవ్, ఓయూ జెఏసి అధ్యక్షుడు నక్క శ్రీశైలం యాదవ్, జవ్వాజి వెంకటేశం యాదవ్, ఈరటి బాలరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫారం ప్రారంభం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని 6వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్ ఫారంను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీటీసీలు ముత్తయ్య, చిరుమర్తి యాదయ్య, సీపీఐ(ఎం) నాయకులు చింతపల్లి బయన్న, కో ఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.



అటవీ భూములకు హక్కు పత్రాలివ్వాలి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

అటవీ భూమి సాగులో ఉన్న ప్రతి రైతుకు హక్కు పత్రాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కోర్ర శంకర్‌నాయక్ అన్నారు. శనివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అటవీ భూములు హక్కు పత్రాలు ఇస్తామని సర్వే చేసి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పాస్ బుక్కులు ఇవ్వడం లేదన్నారు. అటవీ సాగు భూములు ఒక రైతుకు రెండు మూడు చోట్ల 10 ఎకరాలు మించకుండా ఉంటే ఆ భూములకు కూడా పట్టాలివ్వాలన్నారు. అటవీ భూములో పట్టా ఉన్న రైతులకు బోరు, కరెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉల్సాయపాలెం గ్రామపంచాయతీ తాటి చెట్టు తండా గాంధీనగర్ తండా గిరిజన రైతుల భూములు గతంలో రెవిన్యూగా ఇప్పుడు ఫారెస్ట్ గా ఉన్నదని ఆ రైతులకు రెవెన్యూ బుక్కులు రాకుండా చేశారని ఆరోపించారు. రెవెన్యూ ఫారెస్ట్ జాయింట్ సర్వే నిర్వహించి ఆ భూమి లెక్కలు తేల్చాలని తెలిపారు. అటవీ భూముల రైతులకు కొత్త అటవీ పాసుబుక్కులు రావడానికి సీపీఐ(ఎం), గిరిజన సంఘాల పోరాట ఫలితమే అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జటంగి సైదులు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోర్ర సైదా నాయక్, గిరిజన సంఘం మండల నాయకులు రమావత్ హనుమంతు నాయక్, సర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- రాత్రి వేళలో తాళం వేసిన ఇండ్లే టార్గెట్
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ



రాత్రి వేళలో తాళం వేసిన ఇండ్లే టార్గెట్ చేస్తూ వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్పీ కే.అపూర్వరావు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. వీరి వద్ద నుండి 51తులాల 9 గ్రాముల బంగారం, 34 తులాల వెండి, మూడు ద్విచక్ర వాహనాలు, 2 సెల్ ఫోన్లు,1 టాబ్ స్వాధీనపరుచుకున్నట్టు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో వరస దొంగతనాలు జరుగుతున్నా క్రమంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల గురించి గాలించినట్టు తెలిపారు. ఈనెల 15 న ఉదయం 6 గంటలకు పానగల్ బై పాస్ వద్ద నమ్మదగిన సమాచారం మేరకు నల్లగొండ 2 టౌన్ సీఐ పీఎన్‌డీ. ప్రసాద్, సిసిఎస్ సీఐ జితేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సిసిఎస్ ఎస్ఐ మహేందర్, నల్లగొండ టూ టౌన్ ఎస్ఐలు రాజశేకర్‌రెడ్డి, సైదులు, పోలీస్ సిబ్బంది, సిసిఎస్ సిబ్బంది విష్ణువర్ధన్ గిరి, రామ్ ప్రసాద్, మోహిన్ పాషా, కలిసి నిందితుణ్ణి పట్టుకొని విచారించారు. కనగల్ మండలం ఎడవెల్లి గ్రామానికి చెందిన రుద్రాక్ష శ్రీను, చెడు వ్యసనలకు అలవాటు పడి ఈ దొంగతనాలు చేస్తూ సులువుగా డబ్బు సంపాదిస్తున్నాడు. ఇతని పై గతంలో రెండు తెలుగు రాష్ట్రాలలో దాదాపు 50 కి పై కేసులలో నిందితుడుగా ఉన్నాడు. ఇతని పైన హైద్రాబాద్ కుల్సుంపుర పోలీసు స్టేషన్ నుండి పీడీ యాక్ట్‌లో జైలుకి వెళ్ళి వచ్చినా తన ప్రవర్తనలో మార్పుకోకుండా నల్లగొండ పట్టణంలో 2 టౌన్ 1 టౌన్, భువనగిరి, చౌటుప్పల్, ఇబ్రహింపట్నం, మహబూబ్ నగర్, కడప, తదితర ప్రాంతాలలో రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడుతూ సుమారు 18 కి పైగా కేసులలో నిందితుడిగా ఉన్నాడు. ఇతనితో పాటు బాస్కర్‌రెడ్డి, అరుణ్‌లు కలిసి దొంగతనాలు చేసేవారు. ప్రధాన నిందితుడు శ్రీను ఇచ్చిన సమాచారం మేరకు భాస్కర్ రెడ్డి, అరుణ్‌ల గురించి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వెతుకుతుండగా ఈ నెల 20న నమ్మదగిన సమాచారం మేరకు నల్లగొండ బస్ స్టాండ్ వద్ద పట్టుకున్నట్టు విచారించారు. నిందితుల నుండి దొంగ సొత్తు కొన్న నలుగురు పైన కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ కేసులో నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సిసిఎస్ డీఎస్పీ, నల్గొండ డీఎస్పీ నరసింహరెడ్డి పర్యవేక్షణలో నల్లగొండ 2 టౌన్ సిఐ పీఎన్‌డీ.ప్రసాద్, సిసిఎస్ సిఐ జితేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సిసిఎస్ ఎస్ఐ మహేందర్, నల్గొండ టూ టౌన్ ఎస్ఐ లు రాజశేకర్ రెడ్డి,సైదులు, సిబ్బంది ఎండి.షంషుద్దీన్ ,శంకర్ ,బాలకోటి, సిసిఎస్ సిబ్బంది విష్ణువర్ధన్ గిరి, రామ్ ప్రసాద్, మోహిన్ పాషాలను ఎస్పీ అభినందించారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
ఆదివారం 21 మే 2023

పరామర్శ

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బొంకూరి ఎల్లయ్య తల్లి బొంకూరి సోమక్క ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిశోర్ కుమార్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, దేవాలయ చైర్మెన్ ముత్యాల వెంకటేశ్వర్లు క్వింటా బియ్యంతో పాటు బీఆర్ఎస్ నాయకులు రూ.4వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్‌గౌడ్, గ్రంథాలయచైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్, ఎంపీటీసీ చెరకు సృజనాపరమేష్, నాయకులు బత్తుల జలంధర్, పూసపెల్లి శ్రీనివాస్, గుణగంటి సంతోష్‌గౌడ్, ఆకారపు భాస్కర్, బొజ్జ యాదగిరి, బొజ్జసాయికిరణ్, మల్లేష్, విజయ్, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు..

పీఏసీఎస్‌ను సందర్శించిన నాబార్డ్ అధికారులు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని యర్రవరం గ్రామ పీఏసీఎస్ అగ్రి అవుట్ లెట్‌ను నాబార్డ్ అధికారులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మెన్ నలజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కోపరేటివ్ బ్యాంకులో ఉన్న గోల్డ్ లాకరు, చెస్ట్, ఎమ్మెస్సీ గోదాము అగ్రి అవుట్లెట్ ప్రారంభానికి సిద్ధంగా ఉందని త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌తో త్వరలో ప్రారంభిస్తామని అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సుధాకర్, సూపర్వైజర్ వెంకటనారాయణ, ఇంజనీర్ భాస్కర్‌రావు, సంఘ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

పుచ్చలపల్లి వ్యక్తి కాదు...ఆయనొక శక్తి

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లులక్ష్మీ**

నవతెలంగాణ-నేరేడుచర్ల



పుచ్చలపల్లి సుందరయ్య ఒక వ్యక్తి కాదు.. ఆయన ఒకశక్తి అని ప్రపంచంలో గుర్తించబడిన 50 మంది నాయకుల్లో సుందరయ్య ఒకరని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి నేరేడుచర్ల మండలంలోని పెంచికల్ దిన్న గ్రామంలో జరిగిన సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు.సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ చిన్నతనం నుండే పేదలు పడుతున్న కష్టాలను చూశారన్నారు.కుల వివక్ష, శ్రమ దోపిడీ వంటివి చూసి చలించిపోయారని తెలిపారు.కొంతమందికి మాత్రమే తిండి, బట్ట, చదువు మరి కొంతమందికి ఎందుకు లేదని ఆనాడే ఆయన పసిగట్టారన్నారు.పాలకులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని తెలిసి ఆనాడే పాలేర్లందర్ని కూడగట్టి వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటు చేశారన్నారు.పెత్తందారుల మీద పోరాటం కొనసాగించారని, సొంత కుటుంబంతోనే విబేధించిన గొప్ప నాయకుడు ప్రపంచ మానవాళికి దిశా నిర్దేశం కేవలం ఎర్రజెండాతోనే సాధ్యమని నమ్మిన వ్యక్తి సుందరయ్య అన్నారు.ఆయన ఆస్తి మొత్తం పార్టీకి ధారపోశారని ఆయన పెండ్లి చేసుకున్న తర్వాత పిల్లలు పుడితే తనకు స్వార్థం పెరుగుతుం దన్నారు.పిల్లలు లేకుండా ఆపరేషన్ చేయించుకున్న మహోన్నత వ్యక్తి సుందరయ్య అని కొనియాడారు. దోపిడి లేని సమాజం రావాలంటే సమసమాజ స్థాపన జరగాలంటే ఏకైక మార్గం ఎర్రజెండా అని నమ్మిన వ్యక్తి సుందరయ్య అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేకవిధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర ఉంటుందన్నారు.సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ మాట్లాడుతూ సుందరయ్య ఒక ఆదర్శవంతమైన వ్యక్తి అన్నారు.కుల నిర్మూలన అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడన్నారు.నెల్లూరు జిల్లా అనిగండ్లపాడు గ్రామంలో 1936లో వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటు చేశారని, తన ఊరిలోనే వ్యవసాయ కార్మికులు దోపిడీ గురవుతున్నారని తెలుసుకొని తన ఊరు నుండే వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించారన్నారు.వీర తెలంగాణ సాయుధ రైతాంగపోరాటంలో ఆయన పాల్గొన్నారని, దక్షిణ భారత దేశంలో పార్టీ నిర్మాణంలో అగ్రగన్యుడన్నారు.వాడవాడల్లో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారని, గ్రామీణ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని ఉద్యమాన్ని బలోపేతం చేశారని తెలిపారు.ప్రజాసమస్యలను వెలికి తీసి ఉద్యమాలతో అధికారులకు పాలకుల దృష్టికి తీసుకెళ్లారని, వాటి పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే వారిని, అలాంటి సుందరయ్య జీవితం మనకు ఎంతో ఆదర్శప్రాయమైందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను,కొదమగుండ్ల నగేష్, కందగట్ల అనంతప్రకాష్,అల్వాలశ్రీధర్, మర్రి నాగేశ్వరరావు,జీడిమెట్ల రవి, బొప్పన రాణమ్మ, పాలకూరి రాములమ్మ, కట్టమధు, మామిడి నాగసైదులు, చలసాని అప్పారావు, నందమూరి బాబురావు, సుంకరివెంకటేశ్వరరావు, కర్నాటి మురళి,అరిబండి ప్రసాద్‌రావు, పాతూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ఎర్రజెండాతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి**

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఎర్రజెండాతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. మండల పరిధిలోని చెట్ల ముకుందపురం గ్రామంలో శనివారం ఆ పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అధ్యక్షతన జరిగిన సీనియర్ నాయకులు కొండమీది గోపయ్య సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గోపయ్య చిన్నతనం నుండి ఎర్ర జెండా పట్టి దున్నేవానికి భూమి కావాలని వెట్టి చాకిరికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పాల్గొని పేదల పక్షాన అనేకమైన పోరాటాలు నిర్వహించారన్నారు. నేటి వరకు పోరాటం చేసిన వ్యక్తి మరణించడం పార్టీకి తీరని లోటన్నారు. అనంతరం గోపయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు మిట్టగొడుగుల ముత్యాలు, చిన్నపంగి నరసయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, మండల కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సైదులు, మాజీ ఎంపీటీసీ పిచ్చమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బచ్చలకూర రాంబాబు, చిరపంగి సోమన్న, జానయ్య, కట్టెల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్ కోసం ప్రభుత్వ భూముల పరిశీలన

- **కలెక్టర్ ఎస్.వెంకట్రావ్**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లా అభివృద్ధిలో భాగంగా ఆటోనగర్ ఏర్పాటు కోసం అనుకూలమైన ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్నామని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.శనివారం సూర్యాపేట మండలం బాలెంల గ్రామ రెవెన్యూ పరిదిలోని 441 సర్వే లో గల ప్రభుత్వభూములు, చివ్వెంల మండలం ఐలాపురంలోని సర్వే నెంబర్ 169 లో గల ప్రభుత్వ భూములు అలాగే సూర్యాపేట మండలం ఇమాంపేటలో ఉన్న సర్వే నెంబర్ 146 లో గల ప్రభుత్వ భూములను కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు.జిల్లా దినదినాభివృద్ధి చెందుతున్నందున మరింతవేగంగా పారిశ్రామిక రంగం కూడా అభివృద్ధి చేసేలా ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్నట్టు తెలిపారు. నీటివనరులు, భూముల అనుకూలత సంబంధిత రెవెన్యూ అధికారులను ద్వారా తెలుసుకున్నారు.ఆటోనగర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి అందచేయాలని ఆదేశించారు.అనంతరం ఇమామ్‌పేటలో ప్రభుత్వ భూముల పరిశీలన అనంతరం మున్సిపల్ ఆధ్వర్యంలో మలవిసర్జనల ద్వారా తయారు చేసే ఎరువులకేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలని అధికారులను



ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏడీ ల్యాండ్ రికార్డ్స్ నాగేందర్, జీఎం పరిశ్రమలు తిరుపతయ్య, తహసీల్దార్ వెంకన్న, సర్వేయర్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-అనంతగిరి



ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వెలది పద్మావతి అన్నారు. శనివారం మండల పరిధిలోని గొండ్రియల గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ పనికి వెళ్లాలంటే మూడు నాలుగు కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, పని చేసే సమయానికి విపరీతమైన ఎండ వేడిమికి వడగాలులకు మహిళలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నామన్నారు. ఉపాధి హామీ కూలి ఎంత పని చేసినా వంద రూపాయలు మాత్రమే పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పని సమయంలో కనీసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు హెల్త్ కిట్లు మంచినీటి సౌకర్యం కల్పించడం లేదని కూలీలు వాపోతున్నారు. ఒక్క పూట హాజరు మాత్రమే ఏర్పాటు చేయాలని, మస్టర్ విధానాన్ని తీసుకురావాలని ఆమె దృష్టికి తీసుకుని వెళ్లారు. అనంతరం వెలది పద్మావతి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు పనికి తగిన ప్రతిఫలం అందించాలన్నారు. ఉపాధి హామీ పనులలో మంచినీటి సౌకర్యం ఎండ తగలకుండా ఉపశమనానికి టెంటు సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, పనిముట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, మెట్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలి



తిరుమలగిరి: బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలో పార్టీ కార్యకర్తలు నాయకులు విస్తృతంగా ప్రచారం చేసి రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి సూర్యాపేట గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడానికి సైనికుల వల్లే పనిచేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ నుండి మండల చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే నివాస సమీపంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి హాజరై మాట్లాడారు.సీఎంకేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించి ప్రాణ త్యాగాన్ని లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అందిస్తున్నార న్నారు.పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రభుత్వం చేస్తున్న పథకాలను గ్రామస్థాయిలో బూతులెవల్ లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు.నాటి ఉద్యమ కాలం నుండి నేటి బంగారు తెలంగాణ నిర్మాణంలో కార్యకర్తల పాత్ర ఎనలేనిదని తెలిపారు. ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు మన ప్రభుత్వం అందిస్తున్నదన్నారు.కార్యకర్తలుగా మనం ప్రభుత్వం చేసిందే చెప్పుకోవాలన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో శ్రీరాంసాగర్ జలాల ద్వారా రైతులకు ప్రజలకు తాగు, సాగునీరు అందిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.ఒకనాడు హత్యలు ప్రతీకారదాడులతో అట్టుడికిన తుంగతుర్తి నియోజకవర్గం నేడు పచ్చని పొలాలతో సస్యశ్యామలంగా మారిందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికా యుగంధర్‌రావు, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్,బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి,ఎంపీపీ నెమరుగొమ్ములస్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలి రవీందర్‌నాయక్, కే.లక్ష్మయ్య,ప్రవీణ్,నరోత్తం రెడ్డి,రాముగౌడ్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,సర్పంచులు పాల్గొన్నారు.



పాడి చెత్తను అమ్మి లబ్ది పొందాలి

- **మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్**

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణ ప్రజలు పొడి చెత్తను పారేయకుండా వారానికి ఒక్కసారి మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ శేహర్ వారు ఏర్పాటుచేసిన పాయింట్ దగ్గర చెత్తను అమ్మి కేజీకి ఐదు రూపాయలు చొప్పున లబ్ది పొందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.శనివారం స్థానిక 25వ వార్డులో పొడి చెత్త కొనుగోలు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.దీనివలన డబ్బులు జమ చేసుకోవడంతో పాటు రెడ్యూస్ రియూస్ రీసైక్లింగ్ చేసి మనకు ఉపయోగపడే విధంగా చేసుకోవడానికి ఆస్కారం ఉందన్నారు.అదేవిధంగా మంత్రి జగదీశ్‌రెడ్డి అభివృద్ధిలో భాగంగా పట్టణాన్ని చెత్తరహితంగా స్వచ్ఛ సూర్యాపేటగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, 25 వ వార్డు కౌన్సిలర్ ఆకుల కవిత,మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ ఆకుల లవకుశ, బీఆర్ఎస్ నాయకులు బైరు వెంకన్న ముదిరాజ్,శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, కొనుగోలు సంస్థ సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



పేదలకు ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

నవతెలంగాణ-మోతె

అకాలవర్షాలు,ఈదురుగాలలు, రాళ్ల వానకు ఇండ్లు కూలిపోయిన పేదలకు ప్రభుత్వం పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మండలపరిధిలోని రాంపురంతండా ,బుర్కచర్ల, విబాలపురం, రావిపాడు, మామిళ్లగూడ, హుస్సేనాబాద గ్రామాల్లో కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులు, రాళ్ల వాన రావడం వలన ఇండ్లు కూలిపోయిన వారికి పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అకాలవర్షం, ఈదురుగాలులు, వడగండ్ల వాన కురవడం వలన భారీ ఈదురు గాలులు వచ్చి పెద్ద పెద్దవృక్షాలు కూలి ఇండ్ల మీద పడటం వలన గ్రామాల్లో అనేక ఇండ్లు నేలమట్టమయ్యాయన్నారు.ఇండ్లు కూలిపోవడం వలన అనేకమంది నిరాశ్రయులయ్యారన్నారు. స్వల్పంగా దెబ్బతిన్న ఇండ్లకు నష్టం అంచనా వేసి వెంటనే నష్టపరిహారం అందించాలని కోరారు. ప్రమాదం జరిగి రెండు రోజులు గడుస్తున్నా నేటికీ అధికారులు గ్రామాల్లో సంచరించకపోవడం దురదృష్టకరమన్నారు.వెంటనే రెవెన్యూ అధికారులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ యాదగిరికి అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు వెలుగు మధు,చేగువేరా, శీలంసతీష్‌యాదవ్,బాధితులు కోర మంగ్తా, అంగోతు పొట్టి, కొర్ర చిలకమ్మ, భూక్యా దుర్గ పాల్గొన్నారు.

త్వరలో అదనపు జిల్లా కోర్టు ప్రారంభం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ ఇటీవల మంజూరు అయినా అదనపు జిల్లా కోర్టును త్వరలో ప్రారంభించడానికి తగిన ఏర్పాటు చేస్తున్నామని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్ కోర్టు భవన సముదాయాన్ని పరిశీలించిన అనంతరం న్యాయవాదులు ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయన మాట్లాడారు. ఇక్కడ కోర్టు భవన సముదాయం అన్ని వసతులు కలిగి ఉందని, అదనపు జిల్లా కోర్టుతో పాటు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయడానికి కావలసిన సౌకర్యాలు ఈ కోర్టు భవన సముదాయంలో ఏదైనా ఫర్నిచర్ అవసరమైనట్లయితే హైకోర్టు అధికారులకు తెలియజేసి నూతన ఫర్నిచర్ తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లావ్యాప్తంగా వివిధ కోర్టులలో సిబ్బంది కొరత ఉండటం చేత న్యాయస్థానాలలో కార్యకలాపాలు నిర్వహించటం ఇబ్బందిగా మారిందని దీనిని అధిగమించడానికి నూతన సిబ్బందిని నియామకానికి తగిన ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జూన్ మొదటి వారంలో అదనపు జిల్లా కోర్టు ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తిని గజమాల బోకెలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సాముల రామిరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు నారపరాజు శ్రీనివాసరావు, కాలువ శ్రీనివాసరావు, అంబటి శ్రీనివాస్‌రెడ్డి, నట్టే సత్యనారాయణ, చల్ల కృష్ణయ్య, రవికుమార్, బాలకృష్ణ, కే.రమాదేవి, మీసాల అంజయ్య, జక్కుల వీరయ్య, నరసింహారావు, చంద్రయ్య, ఉదారి యాదగిరి, దూళిపాల శ్రీనివాస్, జుట్టు కొండ సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, నారాయణరెడ్డి, తాసిల్దార్ జయశ్రీ, ఇన్‌చార్జి సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై వెంకట్‌రెడ్డి , సూపరిండెంట్ సైదా నాయక్, జబ్బర్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయంలో డ్రోన్ల వాడకంపై శిక్షణ

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో డ్రోన్ల వాడకం, వానాకాలంలో సాగుకు అనువైన వరి రకాల సాగుపై ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, సైంటిస్ట్ హెడ్ డాక్టర్ రఘురామరెడ్డి పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. వ్యవసాయంలో డ్రోన్ల వాడకంలో తీసుకోవాల్సిన మెలకువలు, డ్రోన్ల రకాలు, ఎకరానికి వాడాల్సిన పురుగుమందుల/నీటిలో కరిగే ఎరువుల మోతాదును, డ్రోన్ల పరిరక్షణ లేదా మన్నికకు పాటించాల్సిన నిర్వహణ అంశాల గురించి తెలిపారు. బీ. లవకుమార్ మాట్లాడుతూ కేవీకేలో జరిగే శిక్షణ కార్యక్రమాల గురించి, స్వయం ఉపాధిగా డ్రోన్ల పిచికారిని యువతులు నేర్చుకొని ఉపాధి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టీ.కిరణ్ బాబు, డాక్టర్ ఎల్.కృష్ణ, డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కేవీకే కంపసాగర్, కేవీకే శాస్త్రవేత్తలు సిహెచ్ నరేష్, ఏ. కిరణ్, డి .ఆదర్ష్, డాక్టర్ టీ.మాధురి, సుగంధి, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మహిళలు ఆర్థికంగా ఎదగాలి

చివ్వెంల : మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూర్యాపేట తపాలా సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు అన్నారు.శనివారం మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో ఇంటింటికీ మహిళా సమ్మాన్ ఖాతాల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సూర్యాపేట తపాలా సూపరింటెండెంట్ వడ్లమూడి వెంక టేశ్వరరావు మాట్లాడారు.సూర్యాపేట పోస్టల్‌డివిజన్‌లో మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ ఖాతాలకు సూర్యాపేట పోస్టల్ సిబ్బంది విస్తృత ప్రచారం కల్పిస్తున్నారని తెలిపారు.సూర్యాపేటజిల్లాలోని ప్రతి గ్రామంలో ప్రత్యక్ష క్యాంపులు పెట్టి ఇంటింటికి తిరుగుతూ మహిళలు బాలికల నుండి ఖాతాలు సేకరిస్తున్నారని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ సోనియా, అసిస్టెంట్ పోస్ట్‌మాస్టర్ ధరావత్ వీరన్న 118 మహిళా సమ్మాన్ ఖాతాలు సేకరించారు.బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సోనియాను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలకొండ కరుణశ్యాంసన్, మాజీ ఎంపీపీ రౌతునర్సింహారావు,పబ్బు సైదులు తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్ష నాయకులకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి



నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్, బీజేపీ, ఎమ్మార్పీఎస్ నా కొడుకులు దళిత బంధు తీసుకోలేదా అని సంబోధించిన ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ అఖిలపక్ష నాయకులకు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య, వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న, ఎంఎస్పీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న, బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియంరామ చంద్రయ్య, తెలంగాణ రక్షణవేదిక నాయకులు భాషపంగు భాస్కర్, బహుజన సమాజ్ మండల శాఖఅధ్యక్షులు మల్లెపాక కృష్ణ,సీపీఐ(ఎం) నాయకులు కడెం లింగయ్య డిమాండ్ చేశారుశనివారం తిరుమలగిరిలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలకేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పైవిధంగా మాట్లాడడం సరికాదన్నారు.వెంటనే ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని, లేనిపక్షంలో ఈనెల 24న వేలాదిమందితో తెలంగాణచౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనతో పాటు దిగ్బంధిస్తామని తెలిపారు.గ్రామాల్లోని దళితవాడలకు ఎమ్మెల్యేను రానివ్వమన్నారు.ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను గ్రామాల్లోని దళితవాడల్లో తెలియజేస్తూ చావుడప్పు మోగిస్తామన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో మాదిగల సామాజిక వర్గానికి 60 వేల ఓట్లు, మాల సామాజిక వర్గానికి 20వేల ఓట్లను మాకుమ్మడిగా ప్రచారం చేసి ఓట్లు వేయికుండా చేస్తామన్నారు.తుంగతుర్తి నియోజకవర్గంలోని ఇదే వాడలలో పూలదండలు వేసిన చేతులతో క్షమాపణలు చెప్పకపోతే నిరసనలు తెలియజేస్తానని హెచ్చరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎలిసోజు నరేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు బోడ సునీల్, బొజ్జసైదులు,కాంగ్రెస్ నాయకులు ఎర్రయాదగిరి, జిమ్మిలాల్,అబ్బాస్, వీరేశ్, ఎంసీపీఐయూ నాయకులు నలుగురి రమేష్, ఉడుగుసుధాకర్, బీజేపీ నాయకులు వై.దీనదయాల్, బంగారి, కడియంసోమన్న, గొల్ల కురుమ సంఘం నాయకులు బుక్కరాజు తిరుపతియాదవ్,తదితరుల పాల్గొన్నారు.



కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- **డీఆర్‌డీఏ పీడీ సుందరికిరణ్‌కుమార్**

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

ఉపాధి హామీ చట్టంలో పని చేసే కూలీలు వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సుందరి కిరణ్‌కుమార్ తెలిపారు.శనివారం నశీంపేట గ్రామపంచాయతీలో ఉపాధి హామీ చట్టంలో భాగంగా చెరువు పూడికతీత పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎండలు బాగా ఉన్నందున ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు చేయాలని సూచించారు.కొలతల ప్రకారం పని చేయించి కూలీలకు రోజుకు రూ.272 వచ్చే విధంగా పనులు చేయాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈశ్వర్,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ పేమెంట్లపై అవగాహన

పెన్‌పహాడ్: మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో శనివారం డిజిటల్ పేమెంట్లపై ఆజాదికి అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. ఎపిఎం అజయ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ, డీపీఎం రత్తయ్యలు పాల్గొని మాట్లాడారు. ఆన్‌లైన్ పేమెంట్ల ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీసీ సైదులు, కార్యదర్శులు లావణ్య, దివ్యభారతి, విబికే ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

చెట్టు విరిగిపడి రాకపోకలకు అంతరాయం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

అరూరు గ్రామం నుండి వేముల కొండకు వెళ్లే దారిలో శనివారం వీచిన ఈదురు గాలులకు వేప చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగాపడింది.దీంతో ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.



ఖరీఫ్ సాగుకు సమాయత్తం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో ఆలేరు సహాయ వ్యవసాయ సంచాలకులు అధ్యక్షతన ఏఈఓలకు, డీలర్లకు వానాకాలం సాగుకు సమాయత్తం కోసం శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో క్రింది విషయాలపై చర్చించడం జరిగింది. జీలుగ, జనుము పై రైతులకు అవగాహన కల్పించాలని, లూజు విత్తనాలను హెచ్‌టీ పత్తి(బీజీ-3) విత్తనాలను సాగు చేయొద్దని,గ్లైఫోసేట్ కలుపు మందును వాడవద్దని చెప్పారు.

బీజేపీకి పతనం తప్పదు

- వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి.వెంకట్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



అవినీతి,అబద్ధాలతో మతోన్మాద పాలన చేస్తున్న మోడీ ప్రభుత్వానికి పతనం ప్రారంభమైందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు,అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ అన్నారు.శుక్రవారం రాత్రి మండలంలోని పుట్టపాక గ్రామంలో నిర్వహించిన పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిసభలో ఆయన మాట్లాడారు.ప్రజాధనాన్ని లూటీ చేస్తూ కార్పోరేట్ కంపెనీల కొమ్ముకాస్తున్న మోడీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు.మోడీ అబద్ధాల హామీలను ప్రజలు, యువకులు గమనిస్తున్నారన్నారు.కర్నాటక ఎన్నికల ఫలితాలే ఇందుకు ఉదాహరణ అన్నారు.అస్తిత్వ మతరాజకీయాలను ఓడించడం ద్వారానే సుందరయ్య ఆశయాలు నెరవేర్తాయన్నారు.సుందరయ్య తనజీవితమంతా పేదప్రజలు, వ్యవసాయకూలీల కోసం పోరాటాల చేశారన్నారు.దేశంలో సీపీఐ(ఎం)ను బలోపేతం చేసేందుకు ప్రజలను చైతన్యం చేస్తూనే ఎంపీగా, ఎమ్మెల్యేగా నిరంతరం ప్రజా సమస్యల కోసం చట్టసభల్లో కొట్లాడారన్నారు. ఆదర్శనాయకునిగా ప్రపంచంలోనే గుర్తింపు కలిగిన మహానాయకుడన్నారు.గ్రామీణ పేదల ఉపాధి కోసం కమ్యూనిస్టులు పోరాడితే వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేయాలని కుట్ర చేస్తుందన్నారు.రాబోయే ఎన్నికల్లో పేదలు తమ సత్తా ఏందో చూపించి బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. అంతకుముందు పీఎన్ఎం కళాకారులు వీరతెలంగాణ వీధినాటికను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం.రాష్ట్రకమిటీ సభ్యులు నారి ఐలయ్య, పీఎన్ఎం రాష్ట్రకార్యదర్శి కట్ట నర్సింహ, రాష్ట్రఅధ్యక్షుడు ఆనంద్, సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు దొనూరి నర్సిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాసాచారి, మండల కార్యదర్శి దొడయాదిరెడ్డి, సీనియర్ నాయకులు దొంతగోనిపెద్దలు,పీఎన్ఎం జిల్లాకార్యదర్శి ముత్యాలు, అవ్వారు గోవర్ధన్, సీపీఐ(ఎం) నాయకులు పిట్ట రాములు,వి.శేఖర్ ఉపసర్పంచ్, వర్కాల చంద్రశేఖర్, ఎంపీటీసీ మర్రి వసంత, దొంతగాని అమరేందర్, గాజుల అంజయ్య, సుదర్శన్, చారి, కె.మారయ్య పాల్గొన్నారు.



వరిధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-బీబీనగర్

జిల్లావ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు.శనివారం బీబీనగర్ మండలంలోని మక్తనంతారం, వెంకిర్యాల, పల్లెగూడెం, గొల్లగూడెం, గ్రామాల్లోని ధాన్యం కొనుగోలుకేంద్రాలను పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు.సరైన సమయంలో వడ్లు కొనుగోలు చేయగా అధికారులు రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.మూసీ పరివాహక ప్రాంతాలైన బీబీనగర్, వలిగొండ, పోచంపల్లి, మండలాల రైతులను అవస్థలకు గురిచేస్తున్నారని ఆయన మండిపడ్డారు. వడ్లు కొనుగోలు సమయంలో కొనుగోలు చేయకుండా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి పార్టీ ఆత్మీయ సమ్మేళనం పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.అకాల వర్షాల వల్ల రైతులు ఎంతో నష్టపోతున్నారన్నారు.జిల్లా వ్యాప్తంగా ఐదు లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేయాల్సిన ఉన్న నేపథ్యంలో ఇప్పటికీ కేవలం రెండు లక్షల కూడా కొనుగోలు చేయలేకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ గడ్డం బాలకృష్ణ, ఎంపీటీసీలు జిట్టా రజిత అమరేందర్‌రెడ్డి, గండు వసంత బసవయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికంగా దెబ్బతీసేందుకు బీజేపీ కుట్ర

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



దేశాన్ని ఆర్థికంగా దెబ్బతీసేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ఆరోపించారు.శనివారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. దేశంలో 2000 రూపాయల నోటును రద్దు చేస్తూ కేంద్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బీజేపీ పతనానికి నాంది అన్నారు.దేశాన్ని ఆర్థికంగా దెబ్బతీసే విధంగా ఉందన్నారు.నోట్ల రద్దు ఎందుకు చేశారో తెలియదు ఇప్పటివరకూ ఎంత నల్లడబ్బు వెలికి తీసారో తెలియదన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సామాన్యులకు ఇబ్బందులు తప్పవన్నారు.త్వరలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపుతారన్నారు.

232 కిలోల గంజాయి పట్టివేత

- బొలెరో, ట్రాలీఆటో,నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీసీపీ రాజేష్‌చంద్ర

నవతెలంగాణ-భువనగిరిరూరల్



232 కిలోల బరువు గల 114 గంజాయి పొట్లాలు, 4 మొబైల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని ముగ్గుర్ని అరెస్టు చేసినట్టు రాచకొండ కమిషనరేట్ భువనగిరి డీసీపీ రాజేష్‌చంద్ర తెలిపారు.శనివారం ఆయన డీసీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రకు సోలాపూర్ జిల్లా, బార్శి మండలంకు చెందిన ఏ- 1 బజరంగ్ శ్రీరంగ్ కరాడే, ఏ - 2 సాగర్ శివాజీ మస్తుద్, ఏ -3 సుయాస్ రామదాసు సరే స్నేహితులు , కాగా ఏ వన్ శ్రీరంగు కరాడే డ్రైవర్‌గా పని చేస్తూ కొద్దిరోజులుగా ఆర్థికఇబ్బందులతో ఇబ్బందులు పడుతున్నాడు.ఆర్థిక అవసరాల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి గంజాయి తెలంగాణ రాష్ట్రం మీదుగా స్మగ్లింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు.అనంతరం అతను అదే విషయాన్ని ఎటు సాగర్ శివాజీ మస్తుద్‌కు తెలిపి, ఇద్దరు కలిసి భద్రాచలం చింతూరు ప్రాంతానికి వెళ్లి ఏ-4 శుక్ర, ఏ -5 రాంబాబు నుంచి గంజాయి కొనుగోలు చేసి, మహబూబాబాద్ తొర్రూరు , తిరుమలగిరి అడ్డగూడూరు భువనగిరి వయా హైదరాబాద్ మీదుగా సోలాపూర్‌కు తీసుకెళ్లారు.అనంతరం ఏ-1, ఏ-2 , ఏ-3 లు, ఏ-3 కి ఒక మహేంద్ర బొలెరో ట్రాలీ ఆటోలో భద్రాచలం తరువాత చింతూరు వెళ్లి మహేంద్ర బోలేరో ట్రాలీ ఆటోలో ముగ్గురు కలిసి మొత్తం 232 కిలోల బరువు గల 114 గంజాయి ప్యాకెట్లను ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఏ 4 శుక్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఏ-5 రాంబాబు నుంచి కొనుగోలు చేసి భద్రాచలం నుంచి బయలుదేరి సోలాపూర్ వెళ్లే గ్రామంలో చౌల్లా రామారాము గ్రామం వద్ద ఈనెల 19వ తేదీన నాలుగు గంటల సమయంలో పక్క సమాచారంతో రామన్నపేట సీఐ, అడ్డగూడూరు ఎస్సై సిబ్బందితో కలిసి తొర్రూరు- వలిగొండ రోడ్డులోని చౌల్ల హోటల్లో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా, మహేంద్ర బొలెరో ట్రాలీలో ఆటోలో గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని, వారి నుంచి ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం అడ్డగూడూరు తహసీల్దార్ దశరథ సమక్షంలో 232 కిలోల బరువు గల 114 గంజాయి పొట్లాలు, నాలుగు మొబైల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు, ఏ-4, ఏ-5 పరారీలో ఉన్నట్టు తెలిపారు.వారిని త్వరలో పట్టుకోనున్నట్టు తెలిపారు.గంజాయిని పట్టుకున్న పోలీసులను రాచకొండ కమిషనర్ డీఎస్.చౌహన్ అభినందించినట్టు భువనగిరి డీసీపీ రాజేష్‌చంద్ర తెలిపారు.ఈ సమావేశంలో చౌటుప్పల్ ఏసీపీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, రామన్నపేట సీఐ మోతీరాం, అడ్డగూడూరు ఎస్సై ఉదయ్‌కిరణ్, సిబ్బంది మోత్కూర్ ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, చౌటుప్పల్ ఎస్సై అనిల్ పాల్గొన్నారు.

వనపర్తి గ్రామంలో ఆరోగ్య సమితి కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని గ్రామంలో పల్లె దవాఖానలో భాగంగా జన ఆరోగ్య సమితి కమిటీని శనివారం ఏర్పాటు చేశారు.ఆరోగ్య సమితి చైర్మెన్‌గా గ్రామసర్పంచ్ ఏలిమినేటి కృష్ణారెడ్డిని ఎంపిక చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పల్లె దవాఖానలో నెలకొన్న సమస్యలను గుర్తిస్తూ వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కాంచన, ఏఎన్ఎం కిరణ్మయి, పంచాయతీ కార్యదర్శి జుబైర్, వార్డుసభ్యులు జూపల్లి మౌనిక సురేష్, గ్రామపెద్దలు మాజీ ఉపసర్పంచ్ పాండాల మైసయ్య ఆశావర్కర్స్ కసగోని లలిత, ఐలమ్మ, పాల్గొన్నారు.



ప్రభుత్వ భూములను కబ్జాకు గురి కాకుండా పరిరక్షించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం మండలంలోని ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు కబ్జాలకు గురికాకుండా పరిరక్షించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ కోరారు.శనివారం ఆలేరు పట్టణంలో1026 సర్వే నెంబర్లు పేదలకు నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్న ప్రాంతానికి ఎదురుగా ఉన్న దాదాపు 30 గుంటల ప్రభుత్వ భూమిని అధికార బీఆర్ఎస్ పార్టీ, మరికొందరు కలిసి ఇటీవల ప్రభుత్వ భూమిని,కబ్జా చేసేందుకు ప్రయత్నించగా, పాతిన సిమెంట్ పోల్స్, తొలగించిన స్థలాన్ని ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు.ఈ పరిశీలనలో డబల్ బెడ్ రూమ్ శిలాఫలకం పక్క స్థలంతో పాటు,డబల్ బెడ్ రూమ్ కు ఆనుకొని ఉన్న దాదాపు 250 గజాల స్థలాన్ని కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు రాత్రికి రాత్రి వచ్చి కడీలు నాటి వెళ్లారని అక్కడ పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబ్జాలను సీపీఐ(ఎం) ఖండిస్తుందన్నారు.అధికార పార్టీ పేరు చెప్పుకొని కొంతమంది నాయకులు యథేచ్ఛగా ప్రభుత్వ భూములపై కబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. 1026 సర్వే నెంబర్లు ఉన్న ఖాళీ స్థలాలను డబుల్ బెడ్ రూమ్ రాని పేదలకు వెంటనే ఇండ్ల స్థలాలు పట్టాలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మోడీగారి రమేష్, సీపీఐ(ఎం) పట్టణ నాయకులు ఘనగాని మల్లేష్, మోరిగారి అజయ్, వడ్డేమాను బాలరాజు, మోరిగాడి అశోక్ ,ఎలుగల శివ తదితరులు పాల్గొన్నారు.



పత్రికాస్వేచ్ఛను కాపాడాలని జర్నలిస్టుల నిరసన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, జనం టీవీ జర్నలిస్ట్ శంకర్‌పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ మండల కేంద్రంలో శనివారం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.అంతకుముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ఖుర్షిద్‌పాషా మాట్లాడుతూ అవినీతిని వెలికి తీసి ప్రజలకు వాస్తవాలను తెలియ జెస్తున్న జనంటీవీ శంకర్‌పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని, ఆలేరు ప్రెస్‌క్లబ్ డిమాండ్ చేస్తుందన్నారు. పోలీసులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా జర్నలిస్టును అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. పోలీసులు అధికార పార్టీకి తొత్తుగా మారారని ఆరోపించారు.కలానికి సంకెళ్లు వేస్తే ఉద్యమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు హనుమకొండ ఉపేంద్రాచారి, అరె భానుప్రసాద్, గుండు మహేందర్, సామల సిద్దులు, ఆరె సాయికుమార్, కొరుటూరి ఉపేందర్, సిరిగిరిస్వామి,ముల్లేకల రవికుమార్, సీసా సాయిరాం, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షులు చింతకింది వెంకటేశం, పోతుగంటి సంపత్, చింతకింది కృష్ణ, శ్రావణ్, ఎర్రోజురాజు,బోడశ్రీకాంత్, మంచన మల్లేశం,పాకల హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కీలకదశలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమం

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్‌మాదిగ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

29 ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగ, ఉపకులాలు చేస్తున్న ఉద్యమం చాలా కీలకదశకు దశకు చేరుకుందని, ఈ సమయంలో జాతి యావత్తు రాజకీయలకతీతంగా ఏకం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేష్ మాదిగ అన్నారు.శనివారం జిల్లాకేంద్రంలో నల్లగొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం దుబ్బ రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బీఆర్.అంబేద్కర్ ఆలోచన విధానానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.ఎస్సీలలో ఉమ్మడి రిజర్వేషన్ విధానం అమలులో ఉండడం వల్ల కేవలం ఒక్క కులం మాత్రమే ఏకపక్షంగా రిజర్వేషన్లు దోచుకుంటుందన్నారు.అందుకోసం హైదరాబాద్ కేంద్రంగా మాదిగల శక్తిని చాటి చెప్పడానికి మాదిగలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అందులో భాగంగా టార్గెట్ 50 డేస్ కార్యాచరణలో ప్రతిగ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలు వేసుకొని ఉద్యమాన్ని బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న, జాతీయ ప్రధానకార్యదర్శి బొజ్జ సైదులు, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జి బోడ సునీల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, భువనగిరి నియోజకవర్గ కన్వీనర్ సందెల శ్రీనివాస్, మండల కన్వీనర్లు బోయ లింగస్వామి, మధు, లింగస్వామి, జహంగీర్, ఉపేందర్, మహేష్, శ్రీపతి, ఎల్లేశ్, కిరణ్, గోపి, జయరాజ్, సమ్మయ్య పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బడుగు, బలహీనవర్గాలను అన్నివిధాలుగానూ ఆదుకునే ఉద్దేశంతో సీఎం కేసీఆర్, కులవృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థికసాయం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆలేరు పట్టణ రజక , నాయి బ్రాహ్మణ,కమ్మరి ,వడ్రంగి ,మేజరీ తదితర కులవృత్తిదారులు శనివారం ఆలేరు పట్టణంలో రైల్వేస్టేషన్ సమీపంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలా భిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్‌కుమార్, తునికి గణేష్, ఆలేటి భాస్కర్, బాలకిషన్ అశోక్, సంతోష్, ఉపేందర్, కృష్ణ, నాయిబ్రాహ్మణ సంఘం అధ్య క్షులు కాసులబాద శివ, పాండు, ఉపేందర్, రంగబాబు,రాము,సుభాష్,మేదరి సంఘం అధ్యక్షుడు కనికరం భిక్షపతి,హరిబాబు,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



అసంఘటిత రంగకార్మికులకు న్యాయచైతన్య సదస్సు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

శనివారం జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ పెన్షనర్స్ సమావేశ మందిరంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, సీఎస్‌సీ హెల్త్ సర్వీస్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జిల్లాలో సంగటిత రంగ కార్మికులకు చట్టపరమైన హక్కులపై న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె.మురళీమోహన్ హాజరై మాట్లాడారు.కార్మికుల శక్తి,వారి శ్రమ,దేశాభివృద్ధిపై కీలక పాత్ర వహిస్తుందన్నారు.దీనికై వారి సంక్షేమం కోసం ముఖ్యంగా అసంఘటిత కార్మికుల సామాజికభద్రతా చట్టం, 2008 రూపొందించబడిందన్నారు.అసంఘటిత కార్మికుడు అనగా ఆధారిత కార్మికుడు లేదా వేతన కార్మికుడని, ఇట్టి చట్టం ద్వారా వారికి హక్కులు కల్పించబడ్డాయని తెలిపారు. అసంఘటిత కార్మికులు ఈ-శ్రమ్ ద్వారా వారి పేర్లను నమోదు చేసుకొని విధిగా గుర్తింపు కార్డులు పొందాలన్నారు.ఈ గుర్తింపు కార్డులు పొందినట్లయితే వారికి అందాల్సిన ప్రయోజనాలన్ని అందుతాయన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ చట్టపరమైన సంక్షేమ పథకాల లబ్ధిని వారికి వివరించారు.కార్మికులు సంక్షేమ లబ్ధిపై అడిగిన వాటికి సలహా ఇచ్చి , సహాయ కార్మిక శాఖ అధికారి సయ్యద్‌కు కొన్ని సూచనలు చేశారు.ఏదేని న్యాయ సహాయం, సలహా కావాల్సిన వారు యాదాద్రి జిల్లాలోని భువనగిరి, రామన్నపేట్, ఆలేరు, చౌటుప్పల్ కోర్టు ఆవరణలో న్యాయ సేవ సంస్థ కార్యాలయాలను సంప్రదించవచ్చుని అర్హులైన వారు న్యాయ సేవ అధికార చట్టం పరిధులను అనుసరించి ఉచిత న్యాయ సహాయం, సలహా పొందవచ్చని తెలిపారు. అనంతరం కార్మికులకు ఉచిత వైద్య శిబిరం ద్వారా డాక్టర్ సల్మాన్, వైద్య బృందం వైద్య సేవలందించింది.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నామినేటెడ్ సభ్యులు నాగారం అంజయ్య, న్యాయ సహాయ కేంద్రం డిప్యూటి చీఫ్ లీగల్ అయిడ్ కౌంసెల్ జి.శంకర్, సీఎస్ సి హెల్త్ సర్వీస్ క్యాంప్ కోఆర్డినేటర్ సుభాష్ చంద్రబోస్, ఏఐటీయూసీ నాయకులు ఇమ్రాన్,సీఐటీయూ నాయకులు మాయకృష్ణ, పారా లీగల్ వాలంటీర్లు కె.వెంకటేశం, బి.రాంబాయి, సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ అధ్యక్షులు బాలేశ్వర్, కార్యదర్శి జంపాల అంజయ్య, కార్మికులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా నాగరాజు ఎన్నిక

ఆలేరురూరల్: ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం కమిటీ నిర్వహించగా సంఘం నూతన అధ్యక్షుడిగా చాడ నాగరాజు, ఉపాధ్యక్షులుగా చాడరాజు, మాటూరి నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా దాసరి ఆంజనేయులు, కోశాధికారి గుర్రాల బాలరాజు, నేరెళ్ల సోమరాజు మామిండ్ల ఉప్పలయ్య తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గుర్రాల మహేందర్,తోడేటి నరేందర్, నేరెళ్ల రాజు, గుర్రాల బాలకృష్ణ ,చాడ సంపత్,శంకర్, కర్నాకర్, శ్రీను, యాదగిరి, పాండు తదితరులు పాల్గొన్నారు.



తుర్కలషాపురంలో మేకల మందపై పిడుగుపాటు

- 34 మేకలు మృతి,రూ.5 లక్షల ఆస్తి నష్టం
- కన్నీటి పర్యంతమైన మేకల కాపరులు

నవతెలంగాణ-గుండాల



గుండాల మండలం తుర్కలషాపురం గ్రామంలో శనివారం సాయంత్రం ఉరుములు,మెరుపులతో కురిసిన వర్షంలో మేకల మందపై పిడుగుపడి 34 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి.తుర్కలషాపురం గ్రామానికి చెందిన అన్నదమ్ములు ఉప్పుల సత్తయ్య,లింగమల్లు ల మేకలను సత్తయ్య కుమారుడు రమేష్ రోజువారీగానే శనివారం మేతకు తోలుకెళ్లగా సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు,మెరుపులతో భారీ వర్షం కురుస్తుంది.దీంతో ఆయన తమ మేకలను దొడ్లోకి తోలుకెళ్లారు. ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురుస్తుండగా ఒక్కసారిగా దొడ్డిని ఆనుకుని పిడుగు పడింది.ఆ పిడుగుపాటుతో దొడ్లో ఉన్న మందలోని 34 మేకలు అక్కడికక్కడే చనిపోయాయి.అదృష్టవశాత్తు మేకలకాపరులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.34 మేకలు మృతిచెందడంతో వారికి సుమారు రూ.5 లక్షల నష్టంవాటిల్లింది. పిడుగుపాటుతో కళ్ళముందే మేకలు చనిపోవడంతో ఆ కాపర్లు కన్నీరు మున్నీరుగా విలపించారు.మేకలు చనిపోవడంతో తాము తీవ్రంగా నష్టపోయామని,ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని బాధితులు వేడుకున్నారు.ఆర్ఐ వెంకటేశ్వర్లు, గుండాల, మోత్కూరు పశువైద్యాధికారులు ప్రత్యూష, వల్లాల సంతోష్‌కుమార్ సంఘటనా స్థలాన్ని సందర్శించి పంచనామా చేసి,పోస్టుమార్టం నిర్వహించారు.నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపారు.ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్,వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ కొర్న నరేష్, గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు గొర్రెల కాపరులను పరామర్శించారు.వారు విషయాన్ని ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి,కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

పోచంపల్లిచెర్వుకు తూమును ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పోచంపల్లిచెర్వుకు తూమును వెంటనే ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి,ప్రసాదం విష్ణు అన్నారు.శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో పోచంపల్లిచెర్వును వారు సందర్శించి మాట్లాడారు.చెరువులో మట్టి తీసే క్రమంలో చెర్వులో వచ్చే నీటిని కాలువల ద్వారా నేరుగా తూములో నుండి బయటకు పంపిస్తున్నారన్నారు.ఇప్పుడు చెర్వులో మట్టి తీసిన తర్వాత కూడా నీరు యథావిధిగా నేరుగా బయటకు వెళ్తుందని, తద్వారా రైతులు పొలాలు తడి ఆరే అవకాశం లేదని, దానివల్ల రైతాంగం నష్టపోతుందన్నారు.వెంటనే ఈ పంట వేసే సమయం వరకు తూమును ఏర్పాటు చేయాలని కోరారు.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తూమును ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిధంగా తీసిన మట్టిగుంతలను ఎక్కడెక్కడ వదిలేశారని, దానివల్ల మత్స్యకారులకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మంచాలమధు,జగన్, అనిల్‌రెడ్డి, లక్ష్మయ్య, అలీ పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్లను ఉపయోగంలోకి తీసుకురావాలి

నవతెలంగాణ-బీబీనగర్

బీబీనగర్ మండలకేంద్రంలో నిర్మిస్తున్న నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఉపయోగంలోకి తీసుకురావాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్,మండల కార్యదర్శి బండారు శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత లోపించడం, నిర్మాణాల్లో జాప్యం చేయడం వల్ల నేటికీ కేవలం 14 ఇండ్లు పూర్తి చేసి అర్హులైన వారికి కేటాయించడం, కేటాయించిన వారికి ఇండ్లు అప్పచెప్పి వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు గాడి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు ఎల్లాంల సత్యనారాయణ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



మండలంలో పర్యటించిన డీసీసీ అధ్యక్షులు కుంభం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి, రామకృష్ణాపురం గ్రామాల్లో పర్యటించి ఇటీవల వివిధ ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలను పరామర్శించి, వారికి ఆర్థికసాయం అందజేశారు.భవిష్యత్‌లో వారి కుటుంబాలను ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోట పెద్దస్వామి, ఎంపీటీసీ పాశం శివానంద్, చిక్కుల వెంకటేష్,ఎడ్ల శీను, ఆదినారాయణ, చిన్నం శ్రీనివాస్, చుక్కస్వామి, వెంకటేష్ ,నర్సింగ రావు, మెరుగుస్వామి, కొండ అబ్బయ్య, బోయిని నగేష్, ఆనంద్, జమదాగ్ని, రమేష్, పాండు, మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.



నవతెలంగాణ

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థులు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ వైస్‌చైర్మెన్, బాస్కెట్‌బాల్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా కిషోర్ అన్నారు.శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆదేశానుసారం,సూచనలు మేరకు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫరూక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి అండర్-16 బాస్కెట్‌బాల్ సెలక్షన్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసం, శారీరక అభివృద్ధి,స్నేహభావం పెంపొందుతుందన్నారు.ఈ సెలక్షన్లలో ఎంపికయ్యే క్రీడాకారులు ఈనెల 25,26,27వ తేదీల్లో జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం లభిస్తుందన్నారు.బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయికి ఎంపికైన జట్లకు ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో శిక్షణాశిబిరాన్ని నిర్వహించి రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించేందుకు మెళకువలు నేర్పుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరాజ్,మంత్రి శ్రీను,ఇసాక్, అర్జున్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

నీతికి, నిజాయతీకి నిలువెత్తు నిదర్శనం పుచ్చలపల్లి సుందరయ్య జీవితం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

నీతికి,నిజాయతీకి, నిడారంబర జీవితానికి నిలువెత్తు నిదర్శనం పుచ్చలపల్లి సుందరయ్య జీవితమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ అన్నారు.శనివారం రాత్రి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సుందరయ్య 38వ వర్ధంతిని పురస్కరించుకొని చీమల కొండూరు, పెంచికల్‌పహాడ్, వడపర్తి గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి, మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా కొవ్వూరు తాలూకా అలగానిపాడు గ్రామంలో భూస్వామ్య కుటుంబంలో జన్మించిన సుందరయ్య తన జీవితాంతం తాడిత, పీడిత, పేద ప్రజల విముక్తి కోసం పనిచేసిన మహానేతని కొనియాడారు.తన తండ్రి ద్వారా వచ్చిన వందలాది ఎకరాల భూమిని భూమిలేని దళిత పేదలకు పంచి ఇచ్చిన ఘనత సుందరయ కే దక్కిందన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడం ద్వారానే సుందరయ్యకు నిజమైన నివాళు లర్పించినట్టవుతుందన్నారు.బహుముఖ కార్యక్రమాలతో సుందరయ్య స్ఫూర్తిని ఈ తరానికి అందించడం మనందరి కర్తవ్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, మండలకమిటీ సభ్యులు పాండాల మైసయ్య, సిల్వర్ ఎల్లయ్య, మాజీ మండల కమిటీసభ్యులు వడ్డెబోయిన వెంకటేష్, శాఖ కార్యదర్శిలు బోడ ఆంజనేయులు, సుబ్బురు పోశయ్య, నల్ల మల్లేష్,రావుల పోశయ్య మాదాను బల్తరాజు, నల్లగణేష్, రావుల కిష్టయ్య, వడ్డెబోయిన సత్తయ్య రావులవెంకటయ్య పాల్గొన్నారు.

25న వ్యకాస రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-వలిగొండ

ఈనెల 25న ఉపాధి హామీ చట్టరక్షణకై హైదరాబాద్‌లో జరుగనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సిర్పంగి స్వామి,కల్యారి రామచందర్ కోరారు.శనివారం మండలకేంద్రంలో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు.బీజేపీ సారథ్యంలో కొనసాగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందన్నారు.అందులో భాగంగానే గతంలో ఉపాధి హామీ కూలీలకు 60 శాతం నిధులు వేతనాల కోసం ఇచ్చేవారని 40శాతం గ్రామ పంచాయితీలకు ఇచ్చేవారని దాన్ని తొలగించి ప్రస్తుతం కూలీలకు 40 శాతం వేతనాల కోసం ఇస్తూ 60శాతం నిధులను గ్రామపంచాయతీలకు మళ్లించిందన్నారు.దీనివల్ల కూలీలకు సరైన సౌకర్యాలు లేకుండా పోయాయన్నారు.ఈ కార్యక్రమంలో చేగూరి నగేష్,జోగయ్యచారి,శ్రీనివాస్, చేగూరి రామచంద్రయ్య పాల్గొన్నారు.

వాటర్‌క్యాన్లు పంపిణీ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని సోమారం గ్రామంలో బీర్ల ఫౌండేషన్ చైర్మెన్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య సహకారంతో శనివారం వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్‌గౌడ్, భూపతి యాదగిరి, ఎంపీటీసీ ఎర్రోళ్ల స్వరూపబాబు, నాగపురి సదానందం, రంగ నరేష్, రంగ ఆంజనేయులు, ఎండి మద్దుమ్ ,గ్రామ శాఖ అధ్యక్షులు శీలం జగన్మోహన్‌రెడ్డి,జంగా యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలో మహమ్మద్ నూర్నిస్‌భేగం ఇటీవల అనారోగ్యంతో మరణించింది.మృతురాలి కుటుంబానికి.గ్రామ ఉపసర్పంచ్ పుప్పాల సిద్దులు ఆర్థికసాయంగా 25 కిలో బియ్యం,రూ.1000 నగదును అందజేశారు.కుటుంబ సభ్యులు ఉపసర్పంచ్ పుప్పాల సిద్దులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండ్లసిద్దులు, రజిని,రాము,భారత్, టిల్లు,బన్నీపాల్గొన్నారు.

కొనుగోలుధాన్యాన్ని సత్వరమే మిల్లులకు పంపాలి

- లారీల కొరత లేకుండా సత్వర చర్యలు
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు పంపాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ జిల్లా అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ నందు ఆయన ఛాంబర్‌లో ధాన్యం కొనుగోలు, కేంద్రాల నిర్వహణపై అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావుతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వపరంగా కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 2 లక్షల84 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు.రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ నందు రోజువారీగా నమోదు చేసి రైతులకు సత్వర చెల్లింపులు చేయాలని సూచించారు.జిల్లాలో ఇంకా 232 కేంద్రాలు నిర్వహణలో ఉన్నాయని, అలాగే ధాన్యం కొనుగోలు అనంతరం ఇప్పటికే 64 కేంద్రాలను మూసివేశామన్నారు.లారీ కాంట్రాక్టర్లకు అడ్వాన్స్‌రూపంలో ముందుగా నిధులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో తరుచుగా అకాల వర్షాలు పడుతున్నందున కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆత్మకూరుఎస్, మోతె, జాజిరెడ్డిగూడెం, తిరుమలగిరి, నాగారం, మద్దిరాల, నూతనకల్, తుంగతుర్తి మండలాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో సత్వర చర్యలు చేపట్టాలని ఎక్కడ అలాగే లారీల కొరత రాకుండా చూడాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, డీఎం రాంపతి, డీఎంఓ సంతోష్, డీఏఓ రామారావునాయక్, డీఎస్‌ఓ పుల్లయ్య, లారీల కాంట్రాక్టర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రోడ్లు చిన్నగా..బండ్లు పెద్దగా..

నవతెలంగాణ-బొమ్మలరామారం

రోడ్లపై అధిక లోడుతో ఉన్న లారీలు యథేచ్ఛగా తిరుగుతున్నాయి.ఇలాగైతే ప్రమాదాలు జరగవా.? అంటూ పలువురు ఆరోపిస్తున్నారు.అసలే రోడ్డు దుస్థితి అధ్వానంగా తయారయ్యాయి.ఇంకా ఈ రోడ్డుపై అధిక లోడుతూ ఉన్న లారీలు వెళ్తుడడంతో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. బొమ్మలరామారం మండలం చీకటిమామిడి నుండి మర్యాల గ్రామం వరకు ఉన్నటువంటి రోడ్డు పరిస్థితి మరీ దారుణంగా ఉంది.చుట్టుపక్కల ఇటుకబట్టీలు ఉండడంతో అధికలోడున్న ఉన్క పొట్టు లారీలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి.అవి వెళ్లే సమయంలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసే వాహనదారులకు కండ్లలో పడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వాహనపుదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై అధిక రోడ్డుతో ఉన్న లారీలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

దరఖాస్తులు చేసుకోండి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

కార్పొరేట్ కళాశాలలో అడ్మిషన్ల కోసం 22 నుంచి జూన్ 3 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులములు అభివృద్ధి అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏప్రిల్ 2023 నెలలో 10వ తరగతిలో 7.0, 7.0కుపైగా జీపీఏ గ్రేడ్ సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, వికలాంగుల విద్యార్థులు 2023-24 సంవత్సరానికిగాను కార్పొరేట్ కళాశాలలో అడ్మిషన్ పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సంబంధిత ధృవపత్రాలను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని కోరారు.ధ్రువపత్రాలు సరిగా లేని ఎడల అడ్మిషన్ ఇవ్వబడదన్నారు.పూర్తి వివరాలపై జిల్లా షెడ్యూల్ కులాలు అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

సోమేశ్వర ఆలయంలో ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గల సోమేశ్వర ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలకేంద్రానికి చెందిన హైకోర్టు ప్రముఖ న్యాయవాది పెద్ద బచ్చుగారి రామ్‌రెడ్డి కృష్ణకుమారి దంపతుల ఆధ్వర్యంలో పట్టణ ప్రముఖులు ఆలయానికి తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.లోక కల్యాణార్థం వారు ఆలయానికి తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగానికి పెద్దఎత్తున పాలాభిషేకం నిర్వహించారు.వారి వెంట సిద్ధిరామేశ్వర ఆలయ పీఠాధిపతి సదాశివ, మహంతు సిద్ధి రామేశ్వరాలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీధర్,సర్పంచ్ వేణు, ఉపసర్పంచ్ నరేష్ ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని కడిలబాయితండాకు చెందిన రమవాత్ గుణ (70)అనారోగ్యంతో మృతి చెందారు.అయిన కుటుంబానికీ శనివారం రాచకొండడ మాజీ సర్పంచ్ కాట్రోత్ సాగర్ రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రమావత్ మారు, మృతురాలి కుటుంబసభ్యులు, తదతరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధి భూములను అమ్ముకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పోచంపల్లి మున్సిపల్‌అభివృద్ధి భూములను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అమ్ముకున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి ఆరోపించారు.శనివారం మున్సిపల్ పరిధిలోని శ్రీ మిత్ర వెంచర్‌ను శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీమిత్ర వెంచర్,మరో వెంచర్‌లో 4.32 ఎకరాల భూమిని మున్సిపాలిటీ కి కేటాయించిన 10శాతం భూమిలోని పదివేల గజాల స్థలాన్ని ఎమ్మెల్యే ప్రోద్బలంతో ప్రస్తుత మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, మరికొంతమంది అధికార పార్టీ నాయకులు అవకతవకలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకొని అమ్ముకోవడం సిగ్గుచేటన్నారు.ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి సహకారంతో శ్రీ మిత్రవెంచర్ ను 2006లో ఏర్పాటు చేసి పది శాతం మున్సిపాలిటీకి కేటాయిస్తే ఆ భూమిని బైనెంబర్ వేసి మున్సిపల్ చైర్మెన్,వైస్‌చైర్మెన్, బీఆర్‌ఎస్ నాయకులు కలిసి అమ్ముకున్నారని, మున్సిపల్ భూములను కాపాడాల్సిన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మెన్లు భూములను అమ్ముకోవడం సిగ్గుచేటన్నారు. పోచంపల్లి పరిధిలో ఏర్పాటు అయిన అన్ని వెంచర్లలో ఉన్న 10 శాతం భూమి ఉన్నదా..? అన్యాక్రాంతమైందో లేదా..వాటిని కబ్జా చేశారో తెలియనందున ఆ 10 శాతం భూములను అధికారులు పరిశీలించి హద్దులు ఏర్పాటు చేసి భూములను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సుర్కంటి జ్యోతిరంగారెడ్డి,బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్కకృష్ణ, బీజేపీ మండల అధ్యక్షులు మేకల చొక్కారెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సుర్కంటిరంగారెడ్డి, రాష్ట్ర చేనేత సెల్ ఎన్నం శివ, బీజేపీ నాయకులు బస్వలింగం, నాయకులు ముద్దం సతీష్, చెరుకువెంకటేశ్, ముద్దం హరీష్, డబ్బికార్ సాయేశ్, రోహిత్, గణేష్, ఏలే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సామ్రాజ్యవాద విషసంస్కృతికి వ్యతిరేకంగా ఉద్యమించండి

నవతెలంగాణ-ఆలేరురూరల్

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సమాజంలో అశ్లీల విష సంస్కృతి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని సీపీఐఎమ్మెల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి భిక్షపతి కోరారు.శనివారం ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా మహాసభ మర్జోడు సిద్దేశ్వర్ అధ్యక్షతన జరిగింది .మహాసభ ముందుగా యువజన రంగంలో అమరులైన అమరులకు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూనేడు పాలక వర్గాలు యువతను తప్పుదోవ పట్టిస్తూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల లక్ష్యంగా రాజకీయ పార్టీలు యువతను ఉపయోగించుకుంటూ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం రోజుకు పెరిగిపోతుందని నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు లేక చెడు దారి పట్టి అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు,సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సహదేవ్, జిల్లా అధ్యక్షులుఇక్కరీ శ్రీనివాస్‌ఈ కార్యక్రమంలో మామిడాల భాను, ఎం ప్రవీణ్ ఇక్కిరి మధు, బాలరాజు, కుమారు, కళ్లెపు విక్రం. శ్రీకాంత్‌పాల్గొన్నారు.

నూతన కమిటీ ఇదే... అధ్యక్షులుగా మారు జోడు సిద్దేశ్వర్ ,ప్రధాన కార్యదర్శిగా ఎలగందుల సిద్దులు, కోశాధికారిగా కొర్ర సర్వన్ ,సభ్యులు వడ్లకొండ నాగరాజ్, శికిలం కుమారస్వామి, తదితరులు ఎన్నికయ్యారు.

కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలుచేయాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

కళ్లాల్లో ఉన్న రైతుల వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలుచేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర డిమాండ్ చేశారు.భువనగిరి మండలంలో, పట్టణంలోని కొనుగోలుకేంద్రాల్లో రైతుల ధాన్యాన్నివారు పరిశీలించి మాట్లాడారు. కాంగ్రెస్ రైతువిభాగం బృందం పర్యటన చేపట్టిన సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుకాలం శ్రమించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోకి తీసుకొనివస్తే సంబంధిత అధికారులు గానీ, సంబంధిత వ్యవసాయ మార్కెట్ ప్రతినిధులుగాని,బీఆర్‌ఎస్ ఏర్పాటు చేసిన రైతు సమన్వయ సమితులు ఎక్కడ అని ప్రశ్నించారు.కాంగ్రెస్ట్ అఖిలపక్ష పార్టీలను రైతు సంఘాలతో కలిసి రైతుల పక్షాన నిలబడి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీద మిల్లర్ దళారులు సివిల్ సప్లై అధికారులు వ్యవసాయ మార్కెట్ కమిటీలు రైతుల పక్షాన ఉండే విధంగా కలిసి పోరాటం చేస్తామన్నారు.కళ్లాలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలుచేసేంత వరకు పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పట్టణఉపాధ్యక్షులు జిట్టమల్లారెడ్డి, రైతువిభాగం పట్టణ అధ్యక్షుడు నాయిని వెంకటేశం, ఎస్సీ సెల్ జిల్లాకన్వీనర్ దాసరి మధు, అందే నరేష్, రైతులు జిట్ట బాల్ రెడ్డి, గంజి బాల్‌రెడ్డి, కడారి హనుమంతు, బండి చిన్నమల్లేశం, దొడ్డి బాలయ్య, మల్లయ్య, పోచయ్య, ఎట్టయ్య, వెంకటేశం పాల్గొన్నారు.

సెక్రటరీ అందుబాటులో ఉండడం లేదు

నవతెలంగాణ-దేవరకొండ

కొండ భీమనపల్లి గ్రామ సెక్రటరీ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, పలుమార్లు ఫోన్ చేసినా మాట్లాడక పోవడం, గ్రామపంచాయతీకి సరైన సమయంలో రాకపోవడం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎర్ర అంజనేయులు ఆరోపించారు. శనివారం మండల ప్రజా పరిషత్ సీనియర్ అసిస్టెంట్ ఎండీ. లతీఫ్ ఉద్దీన్ లికిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. సెక్రెటరీ రోడ్లు, మురికి కాలువలు గ్రామ సిబ్బందితో శుభ్రం చేపించటంలో విఫలమైయ్యారని ఆరోపించారు. గ్రామపంచాయతీ విధి నిర్వహణలో సమయపాలన నిర్వహించడం లేదని, గ్రామ ప్రజలు ఫోన్ చేసినా ఎత్తడం లేదన్నారు. సెక్రెటరీ ఆధీనంలో ఉన్న పనులన్నిటిపై శ్రద్ధ చూపించాలని ఎంపీడీవో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. గ్రామ కార్యదర్శి విధులకు సక్రమంగా హాజరు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నవతెలంగాణ-దేవరకొండ

పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోధించి సమాజానికి ఉపయోగపడాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. దేవరకొండ పట్టణం గాంధీ బజార్‌కు చెందిన బొడ్డపల్లి రామాచారి కుమార్తె చరితకు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌లో చరిత్ర సృష్టించిన అమ్మాయిని శనివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ చరితను శాలువాతో సన్మానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్వీటీ చల్లేటి భాస్కరాచారి, ఎన్.ఎన్.చారి, నేతల వెంకటేష్, రాచమల్ల నాగయ్య, భీష్మచారి, లింగంపల్లి మధు, వాలు దాస్ రవి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ 16వ వార్షికోత్సవం

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండల కేంద్రంలో సాయి సన్నిధి ఆలయంలో మొదటి రోజు చింతపల్లి మండల కేంద్రంలోని సాగర్ హైవే రోడ్డు సమీపంలో గల శ్రీ సాయినాథ సన్నిధి ఆలయ వార్షికోత్సవం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఉదయం నుంచి బాబా ఆలయంలో భక్తులతో కిట కిటలాడింది. ప్రత్యేక పూజలు ఆలయ కమిటీ చైర్మన్ మంచి కట్టి ధనంజయ ,కమిటీ సభ్యులు నిర్వహించారు. అభిషేకాలు హోమాం అత్యంత వైభవంగా నిర్వహించారు.మంగళవాద్య సంఘోషణ, గణపతి ప్రార్థన, వేదస్వస్తి, గోపూజ, భూతబలి, యాగశాల ప్రవేశము, విష్వక్సేనపూజ, శైవశుద్ధి మహాపుణ్యహవాచనం, పంచగవ్య ఆరాధన, ప్రాశనం, యంత్రవిగ్రహ మార్గలు, ఋత్విక్ వరణ, దీక్షా కంకణధారణ, అఖండ దీపారాధన, మూలమంత్ర జపము అ శ్రీరాజ అర్చన, నీరాజన మంత్రపుష్పములు తదుపరి తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 5 గంటలకు అంకురారోపణ, మహామంటప ఆవాహన, అగ్ని ప్రతిష్టాపన, లక్ష్మీగణపతి సహిత సందర్శన మూలమంత్ర హోమములు, నవకలశ అర్చన, ద్వాదశాలావన, ధ్వజారోహణ, నిత్య బలిహారం, నారీజన మంత్రపుష్పములు, రాజోపచారములు, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు

మరణించిన ఉద్యోగి కుటుంబానికి సాయం

నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తున్న నాంపల్లి సత్తయ్య గత వారం మరణించగా ఆయన తోటి ఉద్యోగులు నాంపల్లి, మర్రిగూడ, గుర్రంపోడు, చండూరు, దేవరకొండ మండలాల నాలుగో తరగతి ఉద్యోగులు సత్తయ్య కుటుంబానికి శనివారం 7 వేల రూపాయల నగదు, ఒక క్వింటాల బియ్యం, 15 కిలోలు మంచి నూనె అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండి జబ్బార్, ఎండి. జహీరుద్దీన్, యాదగిరి, ఇందిరమ్మ, కళావతి, ఎండి. రజాక్, గో, యాదయ్య చింటూ, జలాల్, యాదయ్య, ఎమ్ఏ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో శ్రీ రామలింగేశ్వర దేవస్థానంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం మండల నాయకులు ఉయ్యాల నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమాని సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయ సైదులు, ఉయ్యాల చిన్న నాగరాజు, కొత్త లింగస్వామి, పాలకూరి సాయిబాబా, ఆనగంటి నరేష్, బెలిజ మహేష్, గంగాపురం రాము, ఎండి.సోయల్, కొండ శివ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కార్పొరేట్ కళాశాలలో ప్రవేశాల కోసం పదవ తరగతిలో ఉత్తీర్ణులై జీపీఏ 7 గ్రేడ్ సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈ బీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సల్మా భాను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ల కోసం ఈ నెల 22 నుండి జూన్ 3వ తేదీ వరకు telanganaepass. cgg. gov. in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠకు వేళాయే..!

- 20 నుండి 22వరకు ధ్వజా ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు
- రూ.1.30 కోట్లతో దేవాలయ నిర్మాణం



నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత భక్తి శ్రద్ధలతో బంజారాలు జరుపుకునే లింగబచ్చ, ఆంజనేయ దేవాలయ నిర్మాణాలు మిర్యాలగూడ మండలం లావుడి తండాలో పూర్తి అయ్యాయి. ఈనెల 20 నుండి 22 వరకు విగ్రహాల ప్రతిష్ఠ, ధ్వజా స్తంభ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. పురాతన కాలం నుండి బంజారాలు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే లింగ బసవేశ్వరీడితో పాటు ఆంజనేయ, కాళికామాత, తుల్జభవాని, మేరమ్మయాడి దేవాలయాలు గ్రామంలో ఉండేవి. ఆయా దేవాలయాలు పురాతన కాలం నాటిది కావడంతో వాటి స్థానంలో నూతన దేవాలయాల నిర్మాణానికి గ్రామస్తులు పునుకున్నారు. సుమారు 13 కుంటల స్థలంలో కోటి వ్యయంతో దేవాలయం నిర్మాణాలు ప్రారంభించినప్పటికిని వ్యయం అంతకంతకికి పెరిగి కోటి ముప్పై లక్షలకు దాటింది. ఇంకను పూర్తి స్థాయిలో ప్రహరీ నిర్మించాల్సిన అవసరం ఉంది. నిర్మాణ వ్యయం కోసం గ్రామానికి చెందిన ఉద్యోగులు ఒక నెల వేతనాన్ని విరాళంగా అందించగా గ్రామ ప్రజలు ఎకరానికి ఐదు వేల రూపాయలు వేసుకొని నిర్మాణ పనులు చేపట్టారు. అయినప్పటికీని నిధులు సరిపోకపోవడంతో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు, డాక్టర్స్, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఇతర ఉద్యోగుల నుండి విరాళాలు సేకరించిపనులు పూర్తి చేశారు. లింగబసావేశ్వర, మేరమ్మయాడి, తుల్జభవాని, కాళికామాత, అంజనేయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా గ్రామానికి చెందిన ప్రజలు వారి ఆడ బిడ్డలను నూతన వస్త్రాలు దరింప చేయాలని పురోహితులు సూచించారు.

కార్యక్రమ వివరాలు

20వ తేదీన గణపతి పూజ, గో పూజ, 21వ తేదీన హోమము, 22వ తేదీన యాగం అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. దేవాలయ విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాలు స్వీకరించాలని దేవాలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

వేలంపాట వాయిదా

నవతెలంగాణ-దామరచర్ల

మండలంలోని కల్లేపల్లి బంగారు మైసమ్మ దేవస్థానము వద్ద కొబ్బరికాయలు, పూలదండలు, నిమ్మకాయలు అమ్ముకొను హక్కు, దున్నపోతులు, కొబ్బరి చిప్పలు తలనీలాలు సేకరించుకొను హక్కు ఒక సంవత్సరమునకు గాను శనివారం నిర్వహించాల్సిన వేలం పాటను వాయిదా వేసినట్లు ఆలయ చైర్మెన్ బాష్యా నాయక్, ఈఓ గుజ్జుల కొండారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి ఈ నెల 26 వ తేదీన దేవాలయము వద్ద బహిరంగ వేలము నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సందె రాములు మృతి బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలం తీదేడు (వెంకటంపేట) గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందె శంకర్ తండ్రి సందె రాములు మృతి బాధాకరం అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం తీదేడు గ్రామంలో సందె రాములు గారి దశదిన కార్యక్రమంలో పాల్గొని రాములు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కంకణాల వెంకట్ రెడ్డి పరామర్శించారు. తీదేడు బీఆర్ఎస్ పార్టీ తరుపున రూ.10 వేలతో పాటు ఆయన రూ.5 వేలు కలిపి మొత్తం రూ.15వేల ఆర్థిక సాయాన్ని సందె శంకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, రైతు విభాగం అధ్యక్షుడు మద్ది రామారావు, తీదేడు సొసైటీ డైరెక్టర్ తిరుమణి పాపయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి, ప్రధాన కార్యదర్శి మాదగోని కృష్ణ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి,ఉలుపాల పురుషోత్తంరెడ్డి,సిమర్ల శ్రీను యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడు

నవతెలంగాణ-దేవరకొండ



ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడని దేవ రకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గంలోని 65 మందికి రూ.15.60లక్షలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబాలకు సీఎం కేసీఆర్ అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు, జడ్పీటీసీ కేతవత్ బాలు, జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు టీవీఎన్.రెడ్డి, మునికుంట్ల వెంకటేశ్వర్‌రెడ్డి, అరేకంటి రాములు, గోసుల అనంతగిరి, పొన్నబోయిన సైదులు, మేకల కాశన్న, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, కలీమ్, కుంభం నరేష్, వాడిత్య బాలు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-త్రిపురారం

త్రిపురారం మండల పరిధిలోని మాటూరు గ్రామపంచాయతీలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శనివారం స్థానిక జెడ్పీటీసీ భారతి భాస్కర్‌నాయక్ ప్రారంభించారు. అనంతరం జెడ్పీటీసీ మాట్లాడుతూ యువతీ, యువకులకు విద్యతో పాటు క్రీడ రంగాల్లోకి రాణించాలని కోరారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిగా 15,116 , రెండవ బహుమతి10116, మూడవ బహుమతి7016, అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం ఎస్టీ సెల్ అధ్యక్షులు వెంకట్ రామ్ నాయక్, ఉప సర్పంచ్ శంకర్ నాయక్, లైన్ మాన్ మోతీలాల్ నాయక్, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ రికార్డులు స్వాధీనం

నవతెలంగాణ-త్రిపురారం

త్రిపురారం మండల పరిధిలోని కంప సాగరం గ్రామపంచాయతీలో శనివారం డీఎల్ పీ.ప్రతాప్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. కంప సాగరం గ్రామపంచాయతీలో నిధులు దుర్వినియోగం, కార్యదర్శి నిర్లక్ష్యంపై విచారణ చేపట్టగా గతంలో ఒకసారి రికార్డులను పరిశీలించగా మరల రెండోసారి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. వారి వెంట ఎంపీటీసీ మట్టయ్య, కొండ భాస్కర, సింగం సైదులు, మేదిరి సైదులు, అవిరెడ్డి అశోక్, కందిమల్ల వీరారెడ్డి ఉన్నారు.

వృద్ధ మహిళకు కృత్రిమకాలు అమరిక

నవతెలంగాణ-నకిరేకల్

లైన్స్ క్లబ్ నవ్య, లైన్స్ క్లబ్ నకిరేకల్ ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో వృద్ధ మహిళకు కృత్రిమ కాలని అమర్చారు. షుగర్ వ్యాధి వల్ల తన కాలును కోల్పోగా సికింద్రాబాద్ లైన్స్ క్లబ్ చారిటబుల్ ట్రస్ట్ డిస్టిక్ చైర్ పర్సన్ ఫర్ ఆర్టిఫిషియల్ లింబ్స్ లైన్ కిషోర్ చాబ్రియా, పూజా చాబ్రియా సహకారంతో కృత్రిమ కాలును అందించారు. అదేవిధంగా నిరుపేద కుటుంబానికి రూ.1,116 ల ఆర్థిక సహాయం, నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు బొల్లం శోభ కృష్ణమూర్తి, రావిరాల అశోక్, తక్కెళ్ళపల్లి ప్రభాకర్ రావు, సూర్యచంద్రరావు, ఎన్ రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

దేవకమ్మ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని మూసి రోడ్డులో నివాసముంటున్న చల్లా జానకిరామ్‌రెడ్డి సతీమణి చల్ల దేవకమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఆమె మృతదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ వేర్వేరుగా సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

రైతులకు అందుబాటులో సబ్సిడీపై జీలుగ విత్తనాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండల పరిధిలోని రైతులకు సబ్సిడీ కింద మిర్యాలగూడ, బి.అన్నారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండలం వ్యవసాయ అధికారి స్టెఫిగ్రాఫ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 కేజీల జీలుగ బస్తాకు ధర రూ. 842.70లు రైతులు చెల్లించాలని పేర్కొన్నారు. అవసరమైన రైతులు భూమి పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ తో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సంప్రదించాలని కోరారు.

కాంగ్రెస్ నాయకురాలి మృతి

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు బద్దం వీరమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు.స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డిలతో పాటు కాంగ్రెస్ జిల్లా నాయకులు మృతురాలి మృతదేహంపై పార్టీ జెండాను కప్పి శ్రద్ధాంజలి ఘటించారు.మృతురాలి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.సంతాపం తెలిపిన వారిలో ఆ పార్టీ జిల్లా నాయకులు కళ్లెం కృష్ణారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య,జట్టంగి గణేష్, ఇమ్మారెడ్డి, మహేశ్‌రెడ్డి, దేవిరెడ్డి నర్సిరెడ్డి, తదితరులు ఉన్నారు.

రాళ్ల వర్షం

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఈదురు గాలులతో కూడిన భారీ రాళ్ల వర్షం శనివారం కురిసింది.అకాలవర్షానికి ఐకేపీకేంద్రాల్లో ఉన్న ధాన్యం కప్పడానికి రైతులు ఆందోళన చెందారు.ధాన్యం కొనుగోలు నత్త నడకన కొనసాగడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

బొల్లేపల్లిలో జన ఆరోగ్య సమితి సమావేశం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని బొల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీహెచ్‌సీ స్థాయి జన ఆరోగ్య సమితి సమావేశం భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పీహెచ్‌సీకి అవసరమైన సామగ్రి మందులు ఇతర అవసరాలు మేరకు నిధుల వినియోగంపై ఎజెండాలో చర్చించిన అంశాలను తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ డాక్టర్ శిల్పిని, ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, డాక్టర్ యామిని, జన ఆరోగ్యసమితి కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అండర్‌పాస్ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అండర్ పాస్ నిర్మాణాన్ని ప్రభుత్వం సకాలంలో పూర్తి చేయకపోతే, ప్రజలు మరో పోరాటానికి సిద్ధమవుతారని బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు.అసంపూర్తిగా ఉన్న అండర్‌పాస్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని 50 రోజులుగా చేస్తున్న రిలే నిరాహారదీక్ష ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.అండర్‌పాస్ నిర్మాణాన్ని 100 రోజుల్లో పూర్తి చేయకుండా కాలయాపన చేస్తే ఆలేరు ప్రజలు క్షమించరన్నారు.ఆలేరు నియోజకవర్గంలోని సమస్యలపై తమ పార్టీ దశలవారీగా ఉద్యమం చేపడుతుందన్నారు.దీని నిర్మాణం కోసం 50 రోజులుగా చేస్తున్న రిలే నిరాహారదీక్షకు, ఆలేరు పట్టణ బంద్‌కు సహకరించిన పట్టణ ప్రజలకు, ప్రముఖులకు, వ్యాపారులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ సంగు భూపతి, బడుగు జహంగీర్, దూసరి రాఘవేంద్రగౌడ్, సముద్రాల కల్పన, తునిక దశరథ, బందెల సుభాష్, జాలపు వనజారెడ్డి,కల్లెంరాజుగౌడ్, యలగందుల రమేష్, కటకంరాజు, చింతకింది కీర్తి, పగడాల శ్రీను, నంద గంగేష్, కటకం వెంకటేష్, పత్తి రాములు, జెట్టా సిద్దులు, సదానందం, ఆనంద్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో అధికార పార్టీ ఆగడాలకు, అవినీతి అక్రమాలకు హద్దు లేదు

నవతెలంగాణ-తుంగతుర్తి

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ దళితుడు అన్న సంగతి మరిచి, దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం హేయమైన చర్య అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ అన్నారు.శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ప్రశ్నిస్తే దాడులు చేయడం ఎమ్మెల్యే చేతకానితనానికి నిలువెత్తు నిదర్శనమన్నారు.నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకపోగా అభివృద్ధి గురించి మాట్లాడిన అడ్వకేట్ యుగంధర్‌పై దాడి చేయడం సరికాదన్నారు.నియోజకవర్గంలో అధికార పార్టీ ఆగడాలకు, అవినీతి అక్రమాలకు హద్దు లేకుండా పోయిందన్నారు.ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా పంపిణీ చేయని ఎమ్మెల్యే అభివృద్ధి గురించి మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలు ప్రజాస్వామిక పద్ధతిలోనే తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుందని తెలిపారు.త్వరలోనే ఈ నియోజకవర్గ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నారం సర్పంచ్ మిట్టగడుపుల అనోక్,ప్రవీణ్‌రెడ్డి,బైరు ఏసురత్నం, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆలోచనా విధానం నేటితరానికి ఆదర్శం

నవతెలంగాణ-తిరుమలగిరి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆలోచనా విధానం నేటితరానికి ఆదర్శమని తెలంగాణ తొలి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు.శనివారం ఆయన సూర్యాపేటకు వెళ్తూ మార్గమధ్యలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పై విధంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మీసాలమహేష్, కొమ్ము మధు,అంజి, శ్రీను, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటచలం సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సమాజంలో స్త్రీల అభ్యుదయం కోసం గుడిపాటి వెంకటచలం చేసిన సేవలు చిరస్మరణీయమని విన్నపం పోరాటం స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర వ్యవస్థాపకురాలు చీకూరి లీలావతి అన్నారు. శనివారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన మహాకవి గుడిపాటి వెంకటచలం 19వ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆమె మాట్లాడారు. నాటి సమాజంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను చిన్న చూపును, మనోవేదనను గురించి తన రచనల ద్వారా ఉపన్యాసాల ద్వారా తెలియజేసిన గొప్ప కవి గుడిపాటి వెంకట చలమన్నారు. స్త్రీలకు స్వేచ్ఛా, స్వాతంత్రాలు ఉండాలని, వారి అభిప్రాయాలను గౌరవించాలని మహిళాభ్యుదయం ద్వారానే సమాజ, దేశ అభివృద్ధి జరుగుతుందని గొంతు ఎత్తి తెలియజేసిన కవులలో చలం ముఖ్యులన్నారు. చలంకు చిన్నతనంలోనే బాల్య వివాహం జరిగినప్పటికీ ఆయన తన భార్యను చదివించాలని ఉద్దేశంతో ఆమెను పాఠశాలలు వదిలి తాను కాలేజీకి వెళ్లే వారన్నారు. తన జీవితాంతం స్త్రీ జాతి విముక్తి కోసం చైతన్యం కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. నేడు స్త్రీలు స్వేచ్ఛ స్వాతంత్రాలు పొందుతున్నారంటే ఇటువంటి మహాకవులు ఎందరో చేసిన పోరాటాల ఫలితమే అని



తెలిపారు. ఈ కార్యక్రమంలో కవులు, సాహిత్య వేత్తలు నగరముని ఘంటసాల నిర్మల, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల చెందిన పలువురు కవులు, కళాకారులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను కోదాడ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపూరి సత్యరాజు మాదిగ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కోదాడ పట్టణంలోని రంగా థియేటర్‌లో భారీగా తరలివచ్చిన అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపూరి సత్యరాజు మాదిగ, మండల అధ్యక్షులు బండ్ల దాసు, పట్టణ కార్యదర్శి ఖలీల్, పాషా, ప్రవీణ్, నవీన్, ఉషా, రంజిత్, గోవర్ధన్, శ్రావణ్,నిహాల్, సతీష్, దయా, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.600 కూలీ ఇవ్వాలి

నవతెలంగాణ-నాగారం

ఉపాధి హామీ పథకం కింద పని చేసే కూలీలకు రోజుకు రూ.600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కడియం కుమార్ అన్నారు. శనివారం నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో ఉపాధిహామీ పనిచేస్తే కూలీలను ఆయన కలిసి వారి సమస్యలను తెలుసుకొని మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకు 600 రూపాయలు ఇవ్వడంతోపాటు మెట్ కార్డును జారీ చేయాలన్నారు. పని దినాల సంఖ్యను 100 రోజుల నుండి 200 రోజులకు మార్పు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి గుడిపూరి వెంకటేశ్వర్లు, ఉపాధి హామీ కూలీలు అనూష , యాదయ్య, మణెమ్మ, లింగయ్య, రామస్వామి, పద్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేటకలెక్టరేట్: 2023-24 విద్యా సంవత్సరంలో కార్పొరేట్ కళాశాలలో ప్రవేశం పొందుటకు గిరిజన విద్యార్థిని విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, కె.శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ గిరిజన వసతిగృహము ఆశ్రమ పాఠశాలలలో వసతి పొంది ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన గిరిజన విద్యార్థిని విద్యార్థులు, కేజీబీవీ, ప్రభుత్వ, ఎయిడెడ్, మున్సిపల్, జిల్లా పరిషత్, ప్రభుత్వ రెసిడెన్షియల్, జవహర్ నవోదయ విద్యాలయం, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల యందు గిరిజన విద్యార్థిని విద్యార్థులు విద్యనభ్యసించి 10వ తరగతి పరీక్షాఫలితాలలో 7.0 జీపీఏ నుండి 10 జీపీఏ సాధించిన వారికి కార్పొరేట్ కళాశాలలో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్టు తెలిపారు.ఆసక్తి కలిగిన విద్యార్థినీ విద్యార్థులు https://telanganaepass.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తును ఆన్లైన్ ద్వారా ఈనెల 22నుండి నుండి జూన్ 03 వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

ప్రజల దృష్టిని మళ్లించడానికి దశాబ్ది ఉత్సవాల ఆరాటం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

దశాబ్ద కాలంగా తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల అమలు చేయడంలో విఫలమైన కేసీఆర్ ఇప్పుడు ప్రజల దృష్టి మరల్చి తన వైఫల్యాన్ని కప్పించుకోవడానికి భారీ దశాబ్ది ఉత్సవాల పేరుతో హంగామా చేస్తున్నారని తెలంగాణ జన సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల రమేష్.శంకర్ విమర్శించారు.శనివారం తెలంగాణ జన సమితి మూడో ప్లీనరీ విజయవంతం చేయాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ,కిరణ్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్, పట్టణ అధ్యక్షులు బందన్‌నాయక్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చల్కూరి గోపి, పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనునాయక్ ,సుమన్ నాయక్, సూర్యనారాయణ,యాకుబ్‌రెడ్డి పాల్గొన్నారు.

జెన్నుసార్ రెండో వర్ధంతి బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

ఈనెల 25న మండలంలోని ఏపూరు గ్రామంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు జెన్ను సార్ స్మారక స్థూపావిష్కరణ, గ్రంథాలయ ప్రారంభోత్సవం, రెండవ వర్ధంతి బహిరంగ సభను జయప్రదం చేయాలంటూ ఆ పార్టీ నాయకులు వెంకటకృష్ణ కోరారు.ఆత్మకూర్ గ్రామంలో బస్టాండ్ వద్ద శనివారం కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పగిడి ఎల్లయ్య, మైబెల్లి పరమేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన కోర్టు భవన స్థలాన్ని పరిశీలించిన జిల్లా జడ్జి

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో నూతనంగా నిర్మించనున్న కోర్టు భవన స్థలాన్ని సూర్యాపేట జిల్లా జడ్జి రాజగోపాల్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక జడ్జీ శ్యామ్ సుందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున, ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్ నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎస్.శరత్‌బాబులు భవన నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలను జిల్లా జడ్జికి వివరించారు. వీలైనంత త్వరగా భవన నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. కోర్టు భవనం లేక న్యాయ వాదులు, కక్షి దారులు పడుతున్న ఇబ్బందులు జడ్జీ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన జిల్లా జడ్జీ మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి, న్యాయవాదుల,కక్షి దారులకు ఇబ్బందులు లేకుండా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు అక్కిరాజు యశ్వంత్, ఈదుల కృష్ణయ్య, ఎంఎస్ శాస్త్రి, రామిరెడ్డి, పాషా, సీతారామరాజు, ఉయ్యాల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడికి సాయం

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని పేరబోయిన గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొడ్డి కిరణ్ ఇటీవల డెంటల్ సమస్యతో బాధపడుతూ దవడ ఎముకను తొలగించవలసి రావడంతో ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.60 వేలు ఆర్థిక సాయం శనివారం తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఏదైనా సరే ఆపదని వస్తే సాయం చేయడమే త నవంతు బాధ్యత అన్నారు. పార్టీలకు అతీతంగా పని చేయడమే తన ధ్యేయం అని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదుల రమేష్, చంద్ర, జాజుల వీరయ్య, గండమల్ల లక్ష్మయ్య, కార్తీక్, ఏకమల్లు బుచ్చిబాబు, మద్దూరి బిచ్చం పాల్గొన్నారు.

లింగయ్య మృతి బాధాకరం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

లింగయ్య మృతి బాధాకరమని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పోగుల జాను తండ్రి పోగుల లింగయ్య మృతిచెందారు. శనివారం ఎంపీపీ ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నాతల జానకిరాంరెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కొండ జానకిరాములుగౌడ్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నారాయణ కృష్ణారెడ్డి, ఒగ్గు దేవయ్య, కుక్కడపు రవి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

జాతర మహోత్సవాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని పనిగిరి గ్రామంలో ఆదివారం సీఎస్ఐ మిషన్ ఎంపవర్ మెంట్ సెంటర్ గ్రౌండ్‌లో పనిగిరి పాస్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రూప్ స్థాయి క్రీస్తు సిలువ పునరుత్థాన జాతర మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని పనిగిరి పాస్టరేట్ ట్రెజరర్ ముదిగొండ లాజరు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన శనివారం స్థానికంగా మాట్లాడారు. 38 అడుగుల ఎత్తు గల సిలువ ప్రతిష్టత నాలుగవ వార్షికోత్సవ కార్యక్రమం ఆదివారం సాయంత్రం 4 గంటల నుండి ప్రారంభం అవుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ అధ్యక్ష మండల బిషప్ ది రైట్ రేవడా ప్రోఫె రూబేను మార్క్, పరిమళా రూబెన్ మార్క్ హాజరవుతారని తెలిపారు. పనిగిరి గ్రూప్ సంఘ సభ్యులందరూ సిలువ పండుగను విజయవంతం చేయాలని కోరారు.

క్రీడలతో శారీరక, మానసిక శక్తి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

విద్యార్థులు క్రీడల ద్వారా శారీరక మానసిక శక్తిని పెంపొందించుకోవచ్చు అని హుజూర్‌నగర్ ఎస్టీపీసీఎల్ వెంకట కృష్ణయ్య అన్నారు. పట్టణంలోని వీవీఎం పాఠశాలలో శాంతిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్, కబడ్డీ ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి మాట్లాడారు.విద్యార్థులు చిన్నతనం నుండి క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శాంతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుధాకర్‌రెడ్డి, పిడిలు నాగమణి, బ్రహ్మరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుంటకండ్ల సావిత్రమ్మ వర్ధంతి

నవతెలంగాణ-నాగారం

విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మాతృమూర్తి గుంటకండ్ల సావిత్రమ్మ ఎనిమిదవ వర్ధంతి కుటుంబం శనివారం మండల కేంద్రంలోని మంత్రి నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి తన తండ్రితో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుంటకండ్ల రామచంద్రారెడ్డి, గుంటకండ్ల సునీత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మేరీ లైఫ్ కార్యక్రమంపై అవగాహన

నవతెలంగాణ-పెద్దవూర

ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మేరీ లైఫ్ కార్యక్రమంపై శనివారం చలకుర్తి సెక్టార్ పరిధిలోని హిల్ కాలనీ అంగనివాడీ కేంద్రంలో జిల్లా అధికారి రోజా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య వంతమైన జీవితాన్ని గడపాలంటే సురక్షితమైన తాగునీళ్లు, కమ్యూనిటీ వాటర్ బాడీస్, కలానుగుణంగా ఆహార పదార్థాలు సేవించాలన్నారు. ఔషధ మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలు చేపట్టుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకం తగించు కోవాలని క్లిన్ ఆఫ్ డ్రైవ్‌లో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ గౌసియా బేగం,అంగనివాడీ టీచర్ రాజేశ్వరి, ఆయా ముత్యాలమ్మ ప్రియాంక, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సకల సౌకర్యాలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

విద్యార్థులకు కావాల్సిన సకల సౌకర్యాలతో అన్ని హంగులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల మండల కేంద్రంలో ఏర్పాటు అయిందని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చాంబర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల కరపత్రాలను ఆయన ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఇస్మాయిల్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో విద్యార్థులకు కావాల్సిన సకల సౌకర్యాలను సమకూర్చినట్టు చెప్పారు. తల్లిదండ్రులు ప్రభుత్వ జూనియర్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మెరిట్ స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థులకు అభినందనలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



2022 డిసెంబర్ నెలలో నిర్వహించిన నేషనల్ మెయిన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు పరీక్ష రాయగ మొత్తం 13 మంది విద్యార్థులకు మెయిన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ వచ్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సత్యనారాయణ తెలిపారు. శనివారం స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థులను షీల్డ్ ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.లోక్యా నాయక్, నల్ల నరసింహ, దేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతురాలికి నివాళులు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పంతంగి శంకర్‌గౌడ్, పంతంగి వెంకటేశంగౌడ్‌ల తల్లి శుక్రవారం మధ్యాహ్నం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ కల్లుగీత పారిశ్రామిక సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ శనివారం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. అదేవిధంగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్‌గౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు.వారి వెంట చెరుకు మధుసూధన్, బొడిగె ప్రభాకర్, బొడిగె సైదులు, బొడిగె అంజయ్య బొడిగె బాలరాజు, జిల్లా యాదయ్య, బొడిగె సాయికుమార్, చెరుకు వెంకటేష్, కొయగూర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మండలానికి గుర్తింపు తేవాలి

నవతెలంగాణ-దామరచర్ల

క్రీడలలో రాణించి దామరచర్ల మండలానికి గుర్తింపు తేవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ దుర్గంపూడి నారాయణరెడ్డి అన్నారు. దామరచర్లలో శనివారం నిర్వహించిన సీఎం కప్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, లలో చక్కటి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించారు. కబడ్డీ, వాలీబాల్ కోకో అథ్లెటిక్స్‌లలో అద్భుత నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారులకు ప్రశంసా పత్రాలతో పాటు మెమొంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, ఎంఈఓ బాలాజీ నాయక్, టిఆర్ఎస్ నాయకులు, రవితేజ, హాథిరాం, ఎంపీటీసీలు సైదిరెడ్డి, బాల లక్ష్మీనారాయణ, ఆర్. సైదులు, ఎంపీఓ మోసిన్ అహ్మద్, వ్యాయామ ఉపాధ్యాయులు రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూలిన సెల్‌టవర్ తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలో శనివారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడటంతో పలుచోట్ల తీవ్ర నష్టం సంభవించింది. కరెంటు స్తంభాలు నేలకొరిగి విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి.కొట్టాల గ్రామంలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ విరిగిపడడంతో నాలుగు ఇండ్లు పూర్తిగా ధ్వంసమై బాధిత కుటుంబాలు రోడ్డున పడ్డాయి.ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేని కారణంగా ఎలాంటి ప్రాణా నష్టం సంభవించలేదు. మేటిచందాపురం గ్రామంలో ఆరు ఇండ్ల పై కప్పు రేకులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి.ప్రభుత్వం తక్షణమే తమని ఆర్థికంగా ఆదుకోవాలని కరెంటు స్తంభాల వలన కలిగిన విద్యుత్ అంతరాయాన్ని తొలగించాలని బాధితులు వేడుకుంటున్నారు.

అకాల వర్షానికి కూలిన ఇల్లు

మర్రిగూడ మండలంలో శనివారం కురిసిన అకాల వర్షానికి ఇందుర్తి గ్రామంలోని గిరి యాదయ్యకు సంబంధించిన ఇల్లు పూర్తిగా కూలి నేలమట్టమైంది. ఇంటిలోన సామాగ్రి పూర్తిగా ధ్వంసమై, లక్షల్లో ఆస్తి నష్టం సంభవించినదని, ఉండడానికి ఇల్లు లేక తాము రోడ్డున పడ్డామని, తక్షణమే ప్రభుత్వం స్పందించి తమని ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

ప్రభుత్వ దవాఖానల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ప్రాథమిక దవాఖానాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్య సమితి కమిటీ చైర్మెన్, ఎంపీపీ నరేందర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య నిర్మూలకై రోగాల గూర్చి ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మౌలిక వసతుల సదుపాయం కోసం రూ. 5 లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. గర్భిణీలను ఎప్పటికప్పుడు పరీక్ష నిర్వహించి పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్లంల ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య, గోపులాయిపల్లి సర్పంచ్ భద్రాచలం, మాతా శిశు సంక్షేమ ప్రోగ్రాం జిల్లా అధికారి అరుంధతి, వైద్యాధికారి రామకృష్ణ, ఆయుష్ వైద్యాధికారి సల్మా సుల్తానా, క్షేత్రస్థాయి అధికారి బడుగు శ్రీరాములు స్టాఫ్ నర్స్ జి. శైలజ, సీనియర్ అసిస్టెంట్ కళ, ఫార్మసిస్టు లిల్లీ గ్రేస్, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విద్యా సంవత్సరం 2023 - 24కు సంబంధించి గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న పివిటీజీ కళాశాలు హయత్ నగర్ హైదరాబాద్‌లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్టు గిరిజన గురుకులాల ఆర్సీఓ కే. లక్ష్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసి, సీఈసీ గ్రూపులు ఉన్నాయని, చెంచు, కోలం, తోటి, కొండారెడ్డి, కోలావర్‌కు చెందిన బాల, బాలికల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 2021- 22, 2022 - 23 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు సంబంధిత ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయం నల్లగొండ లో దరఖాస్తు అందజేయాలని తెలిపారు. పదవ తరగతిలో పొందిన జీపీఏ ఆధారంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ కల్పించబడుతుందని పేర్కొన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

నవతెలంగాణ-కట్టంగూర్

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు. శనివారం మండలంలోని ఈదులూరు గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో నిర్వహిస్తున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈనెల 31వ తేదీలోపు పనులని పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, జడ్పిటిసి తరాల బలరాములు, ఎంపీడీవో పోరెల్ల సునీత, ఎంపిఓ అత్తర్ ఫర్వేజ్, ఎంఈఓ మేక నాగయ్య, ఏఈ వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

రైల్లో గుండెపోటుకి గురై వ్యక్తి మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

వందే భారత్ ఎక్స్ప్రెస్ ట్రైన్‌లో ఓ వ్యక్తి గుండెపోటుకు గురవగా, అత్యవసర పరిస్థితుల్లో ట్రైన్‌ను మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో నిలిపారు. బాధితున్ని పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే సికింద్రాబాద్ మీర్పేటకు చెందిన 72 సంవత్సరాల ప్రభాకర్ అనే వ్యక్తి తన మనవరాలు పుట్టు వెంట్రుకల మొక్కు తీర్చు కునేందుకు కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం వందేభారత్ ఎక్స్ ప్రెస్ రైల్లో తిరుపతికి బయలుదేరాడు. నల్లగొండ దాటిన తర్వాత గుండె నొప్పివస్తుందని తెలుపగ మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో అత్యవసరంగా ట్రైన్‌ను నిలిపివేశారు. అప్పటికే ట్రైన్‌లో పలువురు ప్రయాణికులు ప్రభాకర్‌కి సీపీఆర్ చేసి హుటాహుటిన అంబులెన్స్‌లో మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రభాకర్ మృతి చెందారు.

సమ్మర్ క్యాంప్ పిల్లలకు పుస్తకాలు అందజేయడం అభినందనీయం

నవతెలంగాణ-మద్దిరాల

మండలపరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో 20 రోజుల నుండి గ్రామస్తుల సహకారంతో సమ్మర్ క్యాంపును 80 మంది పిల్లలతో నిర్వహించడం జరుగుతుంది.ఈ క్యాంపులో రోజు పిల్లలకు ఆటలు పాటలతో చిన్న చిన్న పదాలు నేర్చుకుంటూ క్యాంపులో పిల్లలు ఆహ్లాదంగా గడుపుతున్నారు. ఈ క్యాంపుకు ఎస్టీమ్డ్ స్టూడెంట్స్ రిఫ్యూస్ ఆర్గనైజేషన్ చైర్‌పర్సన్ కాట్ల వెంకన్న పిల్లలకు నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్,పెన్సిళ్లు, తదితర సామగ్రిని అందించారు.దీనికి గ్రామానికి చెందిన బరపటి క్రాంతికుమార్ టీచర్ తన సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ,తహసీల్దార్ అమీన్‌సింగ్ పాల్గొని కాట్ల వెంకన్న చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్‌మాస్టర్ అబ్బయ్య, సర్పంచ్ బర్పటిఉపేందర్, ఎంపీటీసీ శ్రీలతా శ్రావణ్, జిల్లాగ్రంథాలయ డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, మారెల్లి యాకయ్య,మన్సూర్‌అలీ, శేషగిరిరావు, ఎంవీ.ఫౌండేషన్ ఆర్గనైజర్స్ రాంపాక విజయ్‌కుమార్, యమ విజయ, వాలంటీర్స్ శ్రీనివాస్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతో పేదలకు మేలు

- ఘనంగా యంగ్ టైగర్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని సింహాద్రి యూత్ అసోసియేషన్ నాయకులు కోరారు. జూనియర్ ఎన్టీఆర్ 40 వ పుట్టినరోజు సందర్భంగా శనివారం నల్లగొండ పట్టణంలోని పానగల్‌లో గల చారుమతి చైల్డ్ కేర్ సెంటర్‌లో సింహాద్రి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం అనాథ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సింహాద్రి యూత్ క్లబ్ నాయకులు మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల జయంతులు, పుట్టినరోజులు, పెళ్లిరోజులు సందర్భంగా అనాథ పిల్లల మధ్య వేడుకలు నిర్వహించి అనాథలకు మేమున్న మంటూ భరోసా కలిగించాలని కోరారు. జూనియర్ ఎన్టీఆర్ సినీ ప్రపంచంలో రాణిస్తున్నారని కొనియాడారు. తాతకు తగ్గ తనయుడిగా సినీ లోకంలోనే కాక రాజకీయ రంగంలో కూడా రాణించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి యూత్ సభ్యులు కారింగు వెంకటేష్‌గౌడ్, మామిడాల సత్యం, కారింగు రమేష్, చెనగాని రాము, కారింగ్ బాలాజీ, చేనగాని నాగరాజు, కారింగు నాగరాజు, చనగాని రమేష్, మాదగోని రాజు, తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఓటుకు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-నకిరేకల్

18 సంవత్సరాలు నిండిన యువత కొత్త ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేలా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కృషి చేయాలని జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి సూచించారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే బి ఎల్ ఓ లకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు వంటిపాక వెంకటేశ్వర్లు, గార్లపాటి రవీందర్‌రెడ్డి, మాచర్ల వెంకన్న, మహమూద్ అలీ, పోతుల రవీందర్ పాల్గొన్నారు.

మినీ మహానాడును జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

టీడీపీ ఆధ్వర్యంలో ఈ నెల 22న నిర్వహిస్తున్న స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలు జయప్రదం చేయాలని పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీమన్నారాయణ గార్డెన్స్‌లో శత జయంతి ఉత్సవాలతో పాటు మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వేడుకలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేస్వర్ ముదిరాజ్ పాల్గొంటారని, పార్టీ కుటుంబ సభ్యులు నందమూరి అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నసీరొద్దీన్ బాబా, మచ్చా సైదులు, చవల వెంకటేశ్వర్లు, అనంతరాములు, రమేష్ నాయక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జాడి రాజు అన్నారు. శనివారం మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులుగా పుట్టల దినేష్, ఇన్‌చార్జులుగా కుందారపు రమేష్, కోట కాంతి కుమార్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారి చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ అన్ని వర్గాలకు రాజ్యాధికారం కల్పించడమే లక్ష్యంగా బీఎస్పీ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు, రాష్ట్ర మహిళా కన్వీనర్ నిర్మల, జిల్లా ఇంచార్జ్ ఆది మల్ల గోవర్ధన్, జనరల్ సెక్రెటరీ కత్తుల కాన్సిరాం, మహబూబ్నగర్ జోనల్ కన్వీనర్ ఇంద్రవెల్లి కవిత తదితరులు పాల్గొన్నారు.